Regd No. H. 45 1952 std
GOLKONDA PATRIKA: HYDERABAD
సంపుటి: 8 సంచిక: 192
4 పేజీలు : వెల 0-1-0
హైదరాబాద్: గురువారం
18-8-1955

తెలంగాణా జాతీయ దినపత్రిక

గోల్కొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమ రెడ్డి ఎం. ఏ;

గోవాకు 1500 మంది సత్యాగ్రహులు

బెల్గాం, ఆగస్టు 17

సావంత్‌వాడి సరిహద్దుకు చేరుకొన్న 15వందల మంది సత్యాగ్రహులు 19 వ తేదీన గోవాలో ప్రవేశింపగలరు. నేటి సాయంత్రం సత్యాగ్రహాన్ని కొనసాగించుటకే గోవా అఖిలపక్షవిమోచన కమిటీ నిర్ణయాన్ని తీసుకొన్నది (యు పి ఐ)

గోవాలోపల-బయట పరాకాష్ఠనందుకొంటున్న ప్రజా ఉద్యమం

గోవా సమస్యపై ప్రధాని నెహ్రూ ప్రకటన

ప్రజలు రాయబార కార్యాలయాలకు నష్టం కలిగించరాదని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17

గోవాలోని తాజాపరిస్థితినిగూర్చి లోకసభలో ప్రధాని నెహ్రూ రాజ్యసభలో పండిత్‌పంత్ ప్రకటనల చేశారు

ప్రధాని నెహ్రూ తమప్రకటనల్లో ప్రజలు ఉద్రిక్తతచెంది రాయబార కార్యాలయాలపైదాడిచేయడం హింసాచర్యలకు దిగడం సరికాదని మనగౌరవ ప్రతిష్టలకు భంగకరమని హెచ్చరించారు.

పోర్చుగీస్ పోలీసుల కాల్పులవల్ల ఆగస్టు 15వ తేదీన గోవాలో 14 మంది సత్యాగ్రహులు మరణించారని 13 మంది కి తీవ్రమైనగాయాలు తగిలాయని 20 మందికాడ తెలియడంలేదని రూఢియైన సమాచారమున్నదని నెహ్రూ తెలిపారు జాడ తెలియనట్టుగా భావించబడుతున్న 20 మంది బహుశా గోవాలోనిఅస్పత్రులలో ఉండటమో లేక పోర్చుగీస్ వారినిర్బంధంలో ఉండటమో సంభవమని అభిప్రాయపడినారు వీరు

లోకసభలో ప్రధానినెహ్రూ ముక్తసరిగా ఒక ప్రకటనచేస్తూ ఆగస్టు 15వ తేదీన గోవాలో 1711 మంది దామన్‌లో 249 మంది సత్యాగ్రహులు ప్రవేశించారని వీరిలో గోవానుండి 1691 మంది దామన్‌నుండి 1244 మంది తిరిగివచ్చారని పేర్కొన్నారు

గోవానుండి తిరిగివచ్చినటులు ఇవ్వబడుతున్న సంఖ్యలలో కొన్నికథనాలు సూచాలవు

శాంతియుతమైన సత్యాగ్రహులపై పోర్చుగీస్ పోలీసులు కాల్పులుజరిపినందుకు ఆక్షేపణసూచకంగా నిన్న ప్రజలు జరిపిన ప్రదర్శనలవల్ల విదేశ రాయబార కార్యాలయాలు కాన్సులేట్లకు ఎమైననష్టంకలిగినా పూర్తినష్టపరిహారాన్ని చెల్లించుటకు భారత ప్రభుత్వం సంసిద్ధంగాఉన్నదనిప్రధాని అన్నారు "భారతప్రభుత్వం విదేశీ రాయబార కార్యాలయాల రక్షణకై తనప్రజలపై ఆధారపడజాలక పోయినచో తమ తన పనులగూర్చి గొప్పగా చెప్పుకొనుటకు వీలులేదని" అభిప్రాయపడ్డారు నెహ్రూ. నెహ్రూ ఇంకా ఇలా తెలిపారు

మార్మగోవాలో సత్యాగ్రహం

ఆగస్టు 15వ తేదీన మార్మగోవా దానిచుట్టుపట్టు ప్రదేశాలలో గోవకాలంటిట్లేదే సత్యాగ్రహాలు జరుపబడినవి. వీరు భారతదేశకాలతో అనుసరికి ఒకోకట్టుగా ఏర్పడినారు పోర్చుగీస్ పోలీసులు వీరినిఅరెస్టుచేసి తీవ్రంగా హింసించారు ఆరోజుసాయంత్రంప్రతిచోట ప్రదర్శనలు జరిగినవి- సత్యాగ్రహం మార్మాగోవాలో ప్రధానరోడ్లపై మునిసిపల్ కౌన్సిల్‌ముందు మాడల్ హైస్కూలుముందు మరియు మైదానంలోను జరుపబడినది అరెస్టుచేయబడిన వారిలోకొందరు ప్రముఖ గోవా పౌరులకలరు- ఆగస్టు 14వ తేదీన పోర్చుగీసుఅధికారులచే జాతీయవాదులుఎనలుపురు గోవాపౌరులు అరెస్టుచేయబడినారు- 14, 15 తేదీలలో మొత్తం 70 మంది వీరిలో పలువురు చావగొట్టబడినతర్వాత విడుదలచేయబడినారు

శాంతియుతంగా కొనసాగుతున్న ఉద్యమానికి తుచ్ఛతెచ్చేలాగున్నాయనికాని ఇందు పేర్కొనవలసినవిచారకరమయిన విషయం ప్రజలు విదేశ రాయబార కార్యాలయాలు కాన్సులేట్లపై దాడిచేసి బలవంతంగా భారతదేశకాల ఎగరవేసి వారితదేశకాలనగరంవరకు మరచడమునసూచించారు- "ఏదేశ రాయబారకార్యాలయాల రక్షణ బాధ్యత ఒక్కప్రభుత్వంపైనే లేదు- ప్రజలపైనూ ఉన్నది- అంతర్జాతీయ న్యాయసూత్రాలప్రకారం వారికి తగుగౌరవాలు ఇవ్వవలసినేన్నాయి- మనం ఇంకొక దేశపురాయబార కార్యాలయాలపై అత్యాచారాలకుదిగి ఆదేశంలోని మన రాయబార కార్యాలయాలపై తన రక్షణలకు సత్యమైన ప్రవర్తనకు కోరలేము" అనిఅన్నారు-

నరుపాదస్వామి విరాయబార కార్యాలయాలపై ప్రజలు దాడులు జరిపారో తెలువవలసినదిగా కోరగా బొంబాయిలో ప్రధానంగా ఇట్టిసంఘటనలు జరిగినవన్నారు నెహ్రూ- సభవారు నిన్నజరిగిన ఈసంఘటనపట్ల విచారాన్ని తెలిపుచ్చాలనిఅన్నారు-

బొంబాయిసెక్రటేరియట్‌ముందు ఏమిజరిగినదని కామత్ ప్రశ్నించగా బొంబాయిలో ప్రజలు అధికసంఖ్యలో వీధులలో గూమగారని అక్కడగల వైద్యకార్యాలయాలముందు ప్రదర్శనజరిపారని హైకోర్టుముందుకెళ్ళారని సెక్రటేరియట్ బిల్డింగులచుట్టుముట్టి కొంతనష్టాన్ని జరిపారని ఈసందర్భంలో పలువురుపోలీసులు గాయపడటంజరిగినదని తెలిపారు నెహ్రూ-

పోలీసులు ప్రజలనడ్డుకొనుట చేయడంకష్టమై కాల్పులు జరుపగా ఇద్దరు గాయపడినారు-

కమ్యూనిస్టుపార్టీ డిప్యూటీనాయకుడు హీరకుమారుఖర్జీ ప్రధాని ప్రసంగంలోని కొన్నిఅంశాల సభ దృష్టికి తెచ్చారు

ఇంకా ఇలా తెలిపారు నెహ్రూ-

మార్మగోవాలో సత్యాగ్రహం ఆగస్టు 15వ తేదీన మార్మగోవాలో 1711 మంది దామన్‌లో 249 మంది సత్యాగ్రహులు ప్రవేశించారని వీరిలో గోవానుండి 1691 మంది దామన్‌నుండి 1244 మంది తిరిగివచ్చారని పేర్కొన్నారు

గోవానుండి తిరిగివచ్చినటులు ఇవ్వబడుతున్న సంఖ్యలలో కొన్నికథనాలు సూచాలవు

శాంతియుతమైన సత్యాగ్రహులపై పోర్చుగీస్ పోలీసులు కాల్పులుజరిపినందుకు ఆక్షేపణసూచకంగా నిన్న ప్రజలు జరిపిన ప్రదర్శనలవల్ల విదేశ రాయబార కార్యాలయాలు కాన్సులేట్లకు ఎమైననష్టంకలిగినా పూర్తినష్టపరిహారాన్ని చెల్లించుటకు భారత ప్రభుత్వం సంసిద్ధంగాఉన్నదనిప్రధాని అన్నారు "భారతప్రభుత్వం విదేశీ రాయబార కార్యాలయాల రక్షణకై తనప్రజలపై ఆధారపడజాలక పోయినచో తమ తన పనులగూర్చి గొప్పగా చెప్పుకొనుటకు వీలులేదని" అభిప్రాయపడ్డారు నెహ్రూ. నెహ్రూ ఇంకా ఇలా తెలిపారు

మార్మగోవాలో సత్యాగ్రహం

ఆగస్టు 15వ తేదీన మార్మగోవా దానిచుట్టుపట్టు ప్రదేశాలలో గోవకాలంటిట్లేదే సత్యాగ్రహాలు జరుపబడినవి. వీరు భారతదేశకాలతో అనుసరికి ఒకోకట్టుగా ఏర్పడినారు పోర్చుగీస్ పోలీసులు వీరినిఅరెస్టుచేసి తీవ్రంగా హింసించారు ఆరోజుసాయంత్రంప్రతిచోట ప్రదర్శనలు జరిగినవి- సత్యాగ్రహం మార్మాగోవాలో ప్రధానరోడ్లపై మునిసిపల్ కౌన్సిల్‌ముందు మాడల్ హైస్కూలుముందు మరియు మైదానంలోను జరుపబడినది అరెస్టుచేయబడిన వారిలోకొందరు ప్రముఖ గోవా పౌరులకలరు- ఆగస్టు 14వ తేదీన పోర్చుగీసుఅధికారులచే జాతీయవాదులుఎనలుపురు గోవాపౌరులు అరెస్టుచేయబడినారు- 14, 15 తేదీలలో మొత్తం 70 మంది వీరిలో పలువురు చావగొట్టబడినతర్వాత విడుదలచేయబడినట్లు

గోవా సరిహద్దుకు వేలసంఖ్యలో సత్యాగ్రహుల చేరిక

పోర్చుగీస్ అమానుష చర్యలతో రెచ్చుతున్న ప్రజా ఉద్యమం

బెల్గాం, ఆగస్టు 17

ప్రాణం విలువైనదేశాని స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కన్నా అది ప్రియతరమైనదికాదు బ్రిటిష్‌వారి తుపాకిగుండ్లు ఆనాడు మనను భయపెట్టలేదు. స్వాతంత్ర్యోద్యమానికి పైపెచ్చు బలాన్ని, పట్టుదలను ఇచ్చినవి నేడు పోర్చుగీస్‌ల దారుణచర్యలు అంతేలని సత్యాగ్రహులు గోవాకు వేలసంఖ్యలో ప్రయాణ మవుతున్నారు-

ప్రజా సోషలిస్టు నాయకుడు మధుదండావతె కమ్యూనిస్టు నాయకుడు ఎస్. జి పాట్కర్‌ల నాయకత్వంలో నూర్గుర్కిపైగా సత్యాగ్రహులు సత్యాగహాన్ని జరుపుటకై గోవా సరిహద్దు అభిముఖంగా వెళ్ళుచున్నారు.

నిరంతరంగా ఆకాశం దిల్లులు పడినట్లు వర్షం కురుస్తున్నా వాతావరణ స్థితులు లెక్కచేయక ధైర్యంతో వీరు 96 కిలోమీటర్ల ప్రయాణం చేశారు గోవా నుండి పోర్చుగీస్‌ల తరిమి వేయబడినవారు మూడుశతాబ్దాలక్రితం శివాజీగారుజరిపిన సంఘాజి విమార్గాన వెళ్ళాడో అదే తోవన వీరియాత్ర సాగుతున్నది

గతరాత్రి సావంత్‌వాడికి25మైళ్ళలోగల అంబోలీఘాట్‌కు వీరు చేరుకొన్నారు వీరు సావంత్‌వాడికి వెళ్ళిన తర్వాత సత్యాగ్రహం ఎలాజరుపాలో నిర్ణయింపబడగలదు ఈ సాయంత్రం 15వందల సత్యాగ్రహులు సావంత్‌వాడికి చేరుకోగలరని భావించబడుచున్నది బాందావద్ద అనుపు కోల్పోయిన ముగ్గురు మృతవీరులఅంబ్యులెన్స్ కారు తీసుకొని వెళ్ళుచుండగా వీరు ఆకారుకఆపి తమబోర్డు అభిధించారు ఈసత్యాగ్రహులు మానవజీవితం విలువైనదైనా స్వాతంత్ర్యం కన్నా అది ప్రియతరమైనది కాదని హింసను ఎదుర్కొని అయినా గోవా విముక్తిని సాధింపవలసినదేనని అంటున్నారు

పెన్‌కమిషన్ నివేదిక

న్యూఢిల్లీ, ఆగస్టు 17

లోకసభలో రేపు మధ్యాహ్నం పెన్ కమిషన్ నివేదికపై చర్చ జరుగుతుంది ఈ నివేదికపై ఎక్కువసేపు చర్చ జరుపుటకు వీలుగా మరి కొన్నిబిల్లులు లోకసభన హడావిడిగా ఇంకొక గంటసేపు పొడిగింపబడినవి

ఈసత్యాగ్రహదళ నాయకుడయిన దండావతె సత్యాగ్రహులు పోర్చుగీస్ హింసాచర్యలకు బెదరి వెనక్కు తిరిగక గాంధీజీ మనకప్పచ్చిన సత్యాగ్రహ ఆయుధం వారి ప్రదర్శనలో పదినక్షత్రపు వృథాయేనని భావించాలి అని అన్నారు బ్రిటిష్‌వారి తుపాకిగుండ్లు మనను భయపెట్టగలుగలేదు స్వాతంత్ర్యమనుకాన్ని విరమింపజాలలేదు ఇక పోర్చుగీస్‌ల తెక్కేమిటి? అని ప్రశ్నించారు

దయ్యాలో రెడ్‌క్రాస్ వర్కరని పిలువబడేవారి శవాలు అమానుషంగా ఉన్నవని విడుదల చేయబడిన సత్యాగ్రహులు అన్నారు ఈ సత్యాగ్రహులు నీగ్రో సైనికులు రాత్రంతా తీవ్రంగా హింసించి ముందుకు వెనక్కు పడిపోయేట్టు కన్నారట రాళ్ళు కలిపిన ఆహారాన్ని బలవంతంగానోటికి కొట్టారట గొట్టాలతో మిరపపొడి పోసి ముట్టించి త్రాగించినారట ఇంకా వీరిని చిన్నగదులలోనికి గాలి ఆడకుండా బంధించినట్లు వీరి వస్త్రాల నెత్తురులో ముంచివేసినట్లు తెలుస్తున్నారు. (యు పి ఐ)

పోర్చుగీస్ రక్షసచర్యల ఎదుర్కొన వేలాది సత్యాగ్రహుల సన్నద్ధత

బెల్గాం, ఆగస్టు 17

స్వాతంత్ర్యం దేవత బలపీఠంపై ఒక వైపు ఆగస్టు 15 వ తేదీన సత్యాగ్రహులు ప్రాణాల అర్పిస్తుండగా మరో వైపు మార్మగోవాలోను, ఇంకా గోవాలోని పలు భాగాలలోను గోవాలచే సత్యాగ్రహాలు ప్రదర్శనలు జరిగాయి. అధికారుల బెదరింపులకు ఎదుర్కొనవలసిన తీవ్ర పరిణామాలక లెక్కచేయక భారతపతాకాలు ఎగురవేయబడినవి

ఆగస్టు 15 వ తేదీనాటి గోవా ఆక్రమణకు పరిస్థితినిగూర్చి ఇప్పుడిప్పుడే వివరాలు తెలుస్తున్నవి ఈ రోజు పోర్చుగీసు అధికారులు పెక్కుమంది గోవన్‌లను అరెస్టుచేశారు అరెస్టు చేయబడినవారు పోలీస్ స్టేషన్‌లలో తీవ్రంగాహింసింపబడికర్వాత విడుదల చేయబడుతున్నారు

పోర్చుగీస్ కానిస్టేబుల్ మృతి

ఆగస్టు 15 న బార్ దేవ మహాలోని స్కోర్ పోలీస్ నాకాపైరహస్యజాతీయ వాదుల కళం దాడిచేసి ఒక పోలీస్ కానిస్టేబుల్‌ను చంపినది పోలీసులు మరియు వీరుపక్షాలమధ్య జరిగినది మిరకా కానిస్టేబుల్ కాలికి బుల్లెట్ తగిలి చనిపోయాడు జాతీయ వాదులు రైఫిళ్ళతో ముందునుండు సామాగ్రి వశపరచుకొన్నారు

నిన్న ఉదయం కలకంచి సరిహద్దులో విడుదల చేయబడిన 530 సత్యాగ్రహులలో రీసు రు ఉపద్రవ స్థితిలో ఉన్నారు వీరిలో ఒకనికి తుపాకిగుండు దెబ్బలు అధికంగా తగిలినవి

సూర్యకాంత్ యశ్వంత్ కాల్పే అను పోర్చుగీస్ ఎజంటు నేడు పోలీసులచరం చేయబడినాడు. అతను క్యాజిల్ రాక్ సరిహద్దు మండి సత్యాగ్రహులు వెంట భారత దేశంలో ప్రవేశించాడు

గోవాలోని సుర్లాగ్రామంలోఆగస్టు 15 న విప్లవజట్లతో ప్రవేశించిన సత్యాగ్రహులు అంతా ఒక దేవాలయంలో నిర్బంధింపబడి కర్వాత కోడ్డు పైకి ప్రొద్దున తీసుకువచ్చి నిలువబెట్టబడినారు పోర్చుగీస్ పోలీసులు ఎటువంటి కదలికనివ్వకుండాచూస్తూ వీరినితీవ్రంగా కొట్టి తుపాకి కుడులతో పొడిచి సరిహద్దు అవల పడిపెట్టినారు

ఆగస్టు 14 రాత్రి గోవాలో ప్రవేశించిన ఇద్దరు సత్యాగ్రహులు నేడు కార్వార్ సరిహద్దున తేలారు వీరు గోవాలో 24 గంటలు గడిపి కర్వాత కార్వార్ సరిహద్దుకు చేర్చుకొన్నారు

కలకత్తా నగరంలో పూర్తి హర్తాళ్

రిక్షాలు, ట్రాములు-కార్లు, రైళ్ళ నిలుపుదల

కలకత్తా, ఆగస్టు 17

గోవా పరిస్థితిపై తీవ్ర ఆక్షేపణను తెలుపుతూ దేశపు అన్ని ప్రధాన నగరాలలోను హర్తాళాలు, ప్రదర్శనలు జరుగుచున్నవి కలకత్తా నగరంలోను ఇంకా పలుచోట్ల విజయవంతంగా హర్తాళాలు జరుగడంతోపాటు గోవా విముక్తిఉద్యమం ప్రాముఖ్యాన్ని అందుకొంటున్నది

గోవా మృతవీరులకు జోహార్లర్పిస్తూ నేడు కలకత్తా నగరమంతటా పూర్తి హర్తాళ్ జరిగింది ట్రాంకార్లు, టాక్సీ పోర్టు బస్సులు, ప్రయాణపేటు కార్లు-ఏవీ తిరుగాడలేదు రోడ్లమీద హర్తాళ్ ప్రకటిస్తూ విద్యార్థుల గుంపులుమాత్రం కానవస్తున్నాయి

కవాణా సౌకర్యాలు లేనందున ప్రభుత్వ కార్యాలయోద్యోగులు కూడా నేడు సరిగా కార్యాలయాలకు రాజాలక పోయారు కనుకారణము మూసివేసినదే ఎక్కటుమయా ప్రజా నీకం నడవనివ్వటలేదు

ఈసాయంత్రము గోవా వీరులకు శ్రద్ధాంజలి సమర్పించేందుకు నగరమంతటా వివిధ స్థలాలలో దాదాపు 12 సమావేశాలు జరుగుతున్నాయి బెంగాలీ చలనచిత్ర పంథ్రవారు నేడు మ్యూజియంలకు అప్రకటించారు. నగరములో జరుగవలసి ఉన్న ఆటలపోటీలన్నీ రద్దయ్యాయి

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేడు ప్రజలెల్లరు సంతాప సభలు జరిపి మృతవీరుల ఆత్మశాంతికి ప్రార్థించవలసిందిగా విజ్ఞప్తి చేశారు,

బారా, సీల్దా స్టేషన్‌లలోని రైళ్ళు సక్రమంగా నడవలేదు ప్రదర్శకులు రైళ్ళను ఆపివేశారు రైలుమార్గాలకి అడ్డంగా స్ట్యాంచన్‌లు కూడా తీయబడినవి పెద్దరాళ్ళను దుంగలను అడ్డుపెట్టారు

నేడు కలకత్తా నగరమంతా నిస్తేజంగా ఉండిపోయింది

పశ్చిమ బెంగాల్ మంత్రులు చాలామంది నేడు సెక్రటేరియట్ పోలీస్ బ్యారాక్‌లో రావలసివచ్చింది నగరంలో రిక్షాల దగ్గరుండి ఆపబడినవి ఒక్క పోలీస్ అబ్జర్వేటరీ, స్కూల్ వ్యాన్‌లు డాక్టర్లు, పత్రికా ప్రతినిధులని లేబుల్స్ అంటి పబడిన కార్లు అనుమతింపబడినవి న్యాయమూర్తి కారు ఆపబడి ఐదు మైళ్ళ దూరంలో గల సెక్రటేరియట్‌కు నడవవలసినదిగా కోరబడినాడు కాని అతను మంత్రివర్గ సమావేశంలో అర్జెంటుగా పాల్గొనవలసి ఉన్నందున కారులో వెళ్ళుటకు అనుమతింపబడినాడు ప్రభుత్వ సెక్రటేరియట్ నేడుపూర్తిగా ఖాళీగా పడిఉన్నది క్లర్కులు ఎవరూ లేరు కొందరు మంత్రులుమాత్రం పని చేశారు తమ దర్శనలో అసిస్టెంట్లు లేకున్నా

బొంబాయిలో ప్రశాంతస్థితి

బొంబాయిలో నిన్నటి ఉద్ధృతం తగిది మచుచోట్ల పరిస్థితి ఉత్కంఠకుండా ఎన్న 25 రౌండ్లు పోలీసులు

(వార్తల పేజీ చూడుము)

గోవా సరిహద్దుకు వేలసంఖ్యలో సత్యాగ్రహుల చేరిక

పోర్చుగీస్ అమానుష చర్యలతో రెచ్చుతున్న ప్రజా ఉద్యమం

బెల్గాం, ఆగస్టు 17

ప్రాణం విలువైనదేశాని స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కన్నా అది ప్రియతరమైనది కాదు బ్రిటిష్‌వారి తుపాకిగుండ్లు ఆనాడు మనను భయపెట్టలేదు. స్వాతంత్ర్యోద్యమానికి పైపెచ్చు బలాన్ని, పట్టుదలను ఇచ్చినవి నేడు పోర్చుగీస్‌ల దారుణచర్యలు అంతేలని సత్యాగ్రహులు గోవాకు వేలసంఖ్యలో ప్రయాణ మవుతున్నారు-

ప్రజా సోషలిస్టు నాయకుడు మధుదండావతె కమ్యూనిస్టు నాయకుడు ఎస్. జి పాట్కర్‌ల నాయకత్వంలో నూర్గురికిపైగా సత్యాగ్రహులు సత్యాగహాన్ని జరుపుటకై గోవా సరిహద్దు అభిముఖంగా వెళ్ళుచున్నారు.

నిరంతరంగా ఆకాశం దిల్లులు పడినట్లు వర్షం కురుస్తున్నా వాతావరణ స్థితులు లెక్కచేయక ధైర్యంతో వీరు 96 కిలోమీటర్ల ప్రయాణం చేశారు గోవా నుండి పోర్చుగీస్‌ల తరిమి వేయబడినవారు మూడుశతాబ్దాలక్రితం శివాజీగారుజరిపిన సంఘాజి విమార్గాన వెళ్ళాడో అదే తోవన వీరియాత్ర సాగుతున్నది

గతరాత్రి సావంత్‌వాడికి25మైళ్ళలోగల అంబోలీఘాట్‌కు వీరు చేరుకొన్నారు వీరు సావంత్‌వాడికి వెళ్ళిన తర్వాత సత్యాగ్రహం ఎలాజరుపాలో నిర్ణయింపబడగలదు ఈ సాయంత్రం 15వందల సత్యాగ్రహులు సావంత్‌వాడికి చేరుకోగలరని భావించబడుచున్నది బాందావద్ద అనుపు కోల్పోయిన ముగ్గురు మృతవీరులఅంబ్యులెన్స్ కారు తీసుకొని వెళ్ళుచుండగా వీరు ఆకారుకఆపి తమబోర్డు అభిధించారు ఈసత్యాగ్రహులు మానవజీవితం విలువైనదైనా స్వాతంత్ర్యం కన్నా అది ప్రియతరమైనది కాదని హింసను ఎదుర్కొని అయినా గోవా విముక్తిని సాధింపవలసినదేనని అంటున్నారు

పెన్‌కమిషన్ నివేదిక

న్యూఢిల్లీ, ఆగస్టు 17

లోకసభలో రేపు మధ్యాహ్నం పెన్ కమిషన్ నివేదికపై చర్చ జరుగుతుంది ఈ నివేదికపై ఎక్కువసేపు చర్చ జరుపుటకు వీలుగా మరి కొన్నిబిల్లులు లోకసభన హడావిడిగా ఇంకొక గంటసేపు పొడిగింపబడినవి

ఈసత్యాగ్రహదళ నాయకుడయిన దండావతె సత్యాగ్రహులు పోర్చుగీస్ హింసాచర్యలకు బెదరి వెనక్కు తిరిగక గాంధీజీ మనకప్పచ్చిన సత్యాగహ ఆయుధం వారి ప్రదర్శనలో పదినక్షత్రపు వృథాయేనని భావించాలి అని అన్నారు బ్రిటిష్‌వారి తుపాకిగుండ్లు మనను భయపెట్టగలుగలేదు స్వాతంత్ర్యమనుకాన్ని విరమింపజాలలేదు ఇక పోర్చుగీస్‌ల తెక్కేమిటి? అని ప్రశ్నించారు

దయ్యాలో రెడ్‌క్రాస్ వర్కరని పిలువబడేవారి శవాలు అమానుషంగా ఉన్నవని విడుదల చేయబడిన సత్యాగ్రహులు అన్నారు ఈ సత్యాగ్రహులు నీగ్రో సైనికులు రాత్రంతా తీవ్రంగా హింసించి ముందుకు వెనక్కు పడిపోయేట్టు కన్నారట రాళ్ళు కలిపిన ఆహారాన్ని బలవంతంగానోటికి కొట్టారట గొట్టాలతో మిరపపొడి పోసి ముట్టించి త్రాగించినారట ఇంకా వీరిని చిన్నగదులలోనికి గాలి ఆడకుండా బంధించినట్లు వీరి వస్త్రాల నెత్తురులో ముంచివేసినట్లు తెలుస్తున్నారు. (యు పి ఐ)

గోవాపై మరికొన్ని చర్యలు...

ప్రభుత్వంత్వరలోనే ప్రకటింపవచ్చునట

న్యూఢిల్లీ, ఆగస్టు 17

శాంతియుత పద్ధతుల ద్వారా గోవా విముక్తికై భారత ప్రభుత్వం మరికొన్ని చర్యలు త్వరలో తీసుకొనవున్నది.

ఈ చర్యలలో పోర్చుగీస్ స్థావరాలు మరియు భారత దేశం మధ్యజరిగేవర్తకవ్యాపారముగూడా కలదు. ప్రభుత్వ ఉన్నత వర్గాలు ఎట్టి చర్యలు తీసుకొనాలో నేడు చర్చించాయి.

పోర్చుగీసు అధికారులు అవలంబిస్తున్న అమానుష విధానాన్ని కొంతమేరకు నడలింప చేయుటకై భారత ప్రభుత్వం తీసుకోగల చర్యలలో రుదిన ఆర్థిక ఆంక్షల విధించడం పార్లమెంటు ప్రస్తుత సమావేశ ప్రారంభంలో లోకసభయందు జరిగినచర్చలో భారతదేశంలోని పోర్చుగీస్ రాయబార కార్యాలయాన్ని మూసివేయడమే కాక శాంతియుత విధానానికి అనుగుణమైన ఇతర చర్యల గూడా దీనం తీసుకొనవచ్చునని ప్రధాని నెహ్రూ తెలిపి ఉన్నారు

(యు పి ఐ)

రు. 25లక్షలతో ఆధునిక సబ్బు ఫ్యాక్టరీ స్థాపన

రాష్ట్రంలో లభించే నూనె గింజలు ఇతర సౌకర్యాల దృష్ట్యా

హైద్రాబాద్, ఆగస్టు 17

కేంద్ర శాస్త్రీయ పారిశ్రామిక ప్రయోగశాలవారు హైద్రాబాద్‌లో 33 వందలటన్నుల సబ్బును ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీని నిర్వహించుటకు రు 25 లక్షలస్కీము కొరకు ప్లానింగ్ కమిషన్‌కు అందచేశారు. ఈస్కీము రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చుటకు కోరబడినది

నూనెలు సూనెగింజలు- ప్రతి సంవత్సరం దేశపు అన్నిరాష్ట్రాలకోళ్లకన్నా హైదరాబాద్‌దే అగ్రతాంబూలం హయిదరాబాదు రాష్ట్రపు అవసరాలకు విష్ణు తదితర నూనెగింజలు లభిస్తాయి ఇవి సబ్బుపరిశ్రమకు ఉపయోగపడగలవు ఇంకొకముఖ్యవిషయం ఈ రాష్ట్రంలో చౌకగా బొగ్గు మరియు కార్మికులు లభిస్తాయి

హయిదరాబాదులో యేర్పడబోయే ఫ్యాక్టరీ ఎనా 3 వేల టన్నుల బట్టలసబ్బును 330 టన్నుల వంటి సబ్బును ఉత్పత్తి చేయగలదు ఈఫ్యాక్టరీలో కూర్చోడ్గ్లిసరైన్ ఉత్పత్తికి కొత్తయూనిట్ పరిశ్రమంచేయుటకు ఇతర పెర్‌ఫూమరీ మరియు టాయిలెట్ అవసరాల పూర్తిచేయుటకు విభాగాలు ఎర్పరచబడ లవు

సూడాన్ భవిష్యత్ సత్వర నిర్ణయం

వెంటనే చర్యలు ప్రారంభించాలని పార్లమెంటు ఏకగ్రీవ తీర్మానం

ఖార్టూమ్, ఆగస్టు 17

సూడాన్ పార్లమెంటు యొక్క రెండు సభలు ఏకగ్రీవంగా ప్రజలకు దేశభవిష్యత్తును గూర్చి నిర్ణయాన్ని ప్రకటించుటకు వెంటనే తగువర్యలు తీసుకొనబడవలెనని తీర్మానించినవి

ఈ తీర్మానం సూడాన్ గవర్నర్ జనరల్‌కు సంబోధిస్తూ చేయబడినది అతనిద్వారా ఇది బ్రిటిష్ మరియు ఈజిప్టు ప్రభుత్వాలకు అందచేయబడగలదు ఈ తీర్మానంపై ఉత్తరదక్షిణ సూడాన్‌కు చెందిన అన్ని రాజకీయ పక్షాలకు ప్రాతినిధ్యం వహించే 19 మంది సభ్యులు సంతకాలు చేశారు

సూడాన్ రాజ్యాంగ నిర్మాణ పరిషత్తుకు ఎన్నికలు జరిపించే అంతర్జాతీయ కమిషన్ నిర్మాణాన్ని గూర్చి పరిశీలించుటకు దర్శ జరుపుటకు సూడాన్ పార్లమెంటు కొద్దిరోజుల్లో తిరిగి సమావేశం కాగలదు

సూడాన్ ఎన్నికల పర్యవేక్షణకై అంతర్జాతీయ కమిషన్ నిర్మాణ పక్షపాతమే సూడాన్ ప్రభుత్వ నిర్ణయానికై పలవలవలెనన్న ప్రతిపాదనను బ్రిటిష్ అధికారికంగా అంగీకరించినది బ్రిటిష్ ప్రభుత్వ నిర్ణయం సూడాన్ గవర్నర్ జనరల్‌కు తెలుపబడినది బ్రిటిష్ సూడాన్ గవర్నర్‌కు బ్రాసిలేఖలో సూడాన్ వ్యవహారాలపట్ల ఆసక్తి లేని తటస్థ రాజ్యం ఈ కమిషన్‌లో ఉండాలని కోరినది బ్రిటిష్ కాదు లేక ఈజిప్టు సూడాన్ పక్షపాతం ఇందులో ఉండరాదని అభిప్రాయ పడుతున్నది.

గోవామృతవీరులకు జోహార్లు

హైద్రాబాద్, ఆగస్టు 17

గోవా సత్యాగ్రహ సమరములో అసువులబాసిన వీరయోధులపట్ల గౌరవ చిహ్నంగా నిన్న ఐ.ఎన్.టి.యు.సి, (గాంధీభవన్) కార్యాలయం మూసి వేయబడింది.

డెమోక్రాటిక్ లాయర్ల అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో (ఆగస్టు 13 న) గోవాలో ప్రజలకు పౌరస్వాతంత్ర్య హక్కులను ప్రసాదించ కుండా దమననీతిని అనుసరిస్తున్నందుకు నిరసిస్తూ తీర్మానించ బడింది

శ్రీ ఎన్. కుమరయ్య హైకోర్టు జడ్జిగా నియమించబడి సందర్భ అభినందన పూర్వకంగా నిన్న ఏర్పాటు చేయ బడినందున్ గోవా మృతవీరులపట్ల సంతాప సూచకంగా వాయిదావేయడింది.

గోవా ఉద్యమాన్ని బలపరస్తూ చిదర్‌లో విద్యార్థులు, ఇతర దుకాణాలవారు ఆగస్టు 13 న హర్తాల్ జరిపారని వార్త చేరింది. ఈ హర్తాల్‌లో 2 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు హైద్రాబాద్‌లోని స్విమ్మింగ్ అసోసియేషన్‌వద్ద 'జరుగవలసిఉన్న హైద్రాబాద్ రాష్ట్ర 8 వ వార్షిక సీనియర్ జూనియర్ యీత చాంపియన్ షిప్ పోటీపైనల్స్, మొదటి ఇంటర్ క్లబ్బుల చాంపియన్‌షిప్ పోటీలు రేపే తెలుపబడుతూ వాయిదా పడ్డాయి.

ఔరంగాబాద్‌లో నిన్న సాలార్ జంగ్ దిష్టిబొమ్మకు దహన సంస్కారాలు జరిగాయి. నగరమంతటా హర్తాల్ జరిగింది, గోవా విముక్తికి ప్రధానసేనాని కఠినచర్య తీసుకోవాలని బహిరంగ సభలో తీర్మానించ బడింది.

హైద్రాబాద్ నగర కాంగ్రెస్ కమిటీ నిన్న సమావేశమై గోవామృత వీరులకు శ్రద్ధాంజలి సమర్పించబడింది. శ్రీ బి-బి రాజు ప్రతిపాదించిన తీర్మానాన్ని పండిత సరోజినీప్రభృతులు పరిదాచారు-

డి.టి.ఆర్- మిల్ కార్మికుల యూనియన్ నిన్న సంతాపదినాన్ని జరిపింది. నిన్న మిల్లులు పనిచేయలేదు

ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల విద్యార్థులు అధ్యాపకులు కూడా సమావేశమై గోవా ఉద్యమములో మృతిచెందిన వీరులకు జోహార్లు సమర్పించారు

శ్రీమతి సుభద్రా బాయి సాగర్ సజీవంగా ఉన్నదని శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 17

నిన్న గోవాలో పోర్చుగీసు పోలీసుల కాల్పులకు చనిపోయినట్లు చెప్పబడిన శ్రీమతి సుభద్రాబాయి సాగర్ యింకనూ సజీవంగా వున్నదని నేడు మధ్యాహ్నం లోక్‌సభలో శ్రీనెహ్రూ ప్రకటించారు.

ఒక అరగంట సేపు సమావేశం వాయిదావేసిన తరువాత తిరిగి సమావేశమైనప్పుడు శ్రీనెహ్రూ ఈ ప్రకటన చేశారు.

రాజ్యసభలో శ్రీవంత్ ఈ సమాచారాన్ని ప్రకటించారు.

ఔరంగాబాద్‌లో స్వాతంత్ర్య దినం

ఔరంగాబాద్, ఆగస్టు 17

ఔరంగాబాద్‌లో స్వాతంత్ర్య దినోత్సవం చాల సంరంభముతో జరుపబడింది అధికారులు, విద్యార్థులు, కర్మకాండలు, పౌరులు కేరింపులిరిచారు. కలెక్టరేట్‌లో కలెక్టరు రక్షణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

ఈ సందర్భంలో మాట్లాడుతూ ఆయన ఔరంగాబాద్‌లో అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించారు ఇప్పటికి జాతీయ విస్తరణ బ్లాకులద్వారా 350 గ్రామాలు పనిచేస్తున్నాయనీ, ద్వితీయ ప్రణాళికలో 13 కోట్లు జిల్లాకు వినియోగంకాగలవనీఅన్నారు ప్రభుత్వోద్యోగులు నిజాయితీతో పని చేయవలసిందిగా ఆయనవిజ్ఞప్తి చేశారు గోవా వీరుల బలిదానాలు కారణంగా సాయింత్రం చేయుకలన్నీరద్దయ్యాయి,

(యు-పి-బి-)

ఉన్నత సం॥ అధిక భాద్రపద శు॥ ౧౧ రా. 11-57 తరువాత రా 11-5 మ. వ 12 16 మొ; 1 49 వరకు

సామాజిక సేవ

దేవుడు మనకు బుద్ధిని, శక్తిని, సంపదను ఇచ్చిన వరకు, దానిని సామాజిక సేవలో ఉపయోగించ వలెను. సర్వమును సమాజమునకు మనం అంకితం చేయవలెను. మనకు అవసరము యెంతో, అంతే వుంచుకోవలెను.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 ఆగస్టు 18 గురువారము

శ్రేయోరాజ్యం

శ్రేయోరాజ్య స్థాపనయే భారతదేశ ఆశయము.

గాంధీ మహాత్ముడు కలలు గాంచిన రామరాజ్యంయొక్క సర్వ లక్షణాలు శ్రేయోరాజ్యములో గుప్తమై యుండగలవు. కేంద్ర మరియు వివిధ స్టేటు ప్రభుత్వాలు తలపెడుతున్న ప్రతి ప్రణాళిక అమలుపరుస్తున్న ప్రతి చట్టంవెనుక యిదే ఆశయమున్నది. భారతదేశ ఎనిమిదవ స్వాతంత్ర్యవార్షికోత్సవ సందర్భమున రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, ప్రధాని నెహ్రూ, వివిధ స్టేట్ గవర్నర్లు, రాజప్రముఖులు' ముఖ్యమంత్రులు తమ తమ స్వాతంత్ర్యదిన సందేశాలలో నిదే ఆశయాన్ని వెల్లడించి యున్నారు.

దేశంలో నిజమైన శ్రేయోరాజ్యాన్ని స్థాపించుటకు ఇండియా దృఢ నిశ్చయాన్ని కలిగియున్నదని రాష్ట్రపతి తమ సందేశంలో తెలియజేసిరి. ఇతర రాజ్యాలలో పంచశీల పునాదులపై స్నేహ భావాలను పెంపొందించుచున్న భారతదేశం అంతరంగిక విషయాలలోకూడ అదేమార్గాన్ని అవలంబిస్తున్నట్లు పండిత నెహ్రూ ప్రకటించిరి. స్వతంత్ర భారతదేశపు మొదటి ఎనిమిది సంవత్సరాలలో బ్రహ్మాండమైన అభివృద్ధి జరిగినది. ఆహార ధాన్యాల కొరత తీరిపోవుటే గాక మనం విదేశాలకు యెగుమతిచేసే స్థితిలో నున్నాము. పారిశ్రామిక రంగంలో గట్టి పునాదులు వేయబడినవి. ఇక ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో దృఢమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించవలసి యున్నది. ద్వితీయ ప్రణాళికా కాలం అంతమయ్యేవరకు శ్రేయోరాజ్యస్థాపన మార్గంపై మనం చాలా దూరం వెళ్ళగలము. మన ధ్యేయాన్ని సాధించువరకు అలసట గైకొనకుండా సర్వశక్తులా ప్రయత్నించి శ్రమించగలమనే భావం ప్రజలందరిలో వ్యాపించుట అవసరం. ప్రజానీకముయొక్క ప్రయత్నం మరియు సాధనద్వారానే యీ తరానే యీ ఉన్నత శిఖరాన్నయినా అందుకోవచ్చును. ప్రథమ పంచవర్ష ప్రణాళికను సిద్ధంచేయునపుడు ప్రజలు నిర్వహించవలసిన పాత్ర విషయములో అనేక అనుమానాలుండెను. అట్టి అనుమానాలకు నేడు తావు లేదు. ప్రజా సహకారం అనుకున్నదానికన్న అధికముగానే లభిస్తున్నది. అందువలననే ద్వితీయ ప్రణాళికా స్వరూపం విశ్వరూపాన్ని దాలుస్తున్నది. దీని ఫలితంగా ఆర్థిక స్వాతంత్ర్యములభించి సంఘ న్యాయం కలుగునని నిస్సంశయముగా చెప్పవచ్చును. దారిద్ర్య నిర్మూలన, అజ్ఞానాంధకారాన్ని పారద్రోలుటకై జరిగే ప్రయత్నాలు కలిగే విజయాలు రాబోవు చరిత్రకారులే వర్ణించవలసి యుండును.

స్వాతంత్ర్యం సిద్ధించిన యింత కొద్ది కాలంలో యే ప్రపంచ రాజ్యమునుకూడ యిట్టి ప్రగతినిగాంచి, యింత వేగంతో శ్రేయోరాజ్య స్థాపనవైపు పురోగమించ లేదని చరిత్ర చెప్పుచున్నది ఆవడి కాంగ్రెసు మహాసభలో సామ్యవాద సమాజ స్థాపన తీర్మానం అంగీకరింపబడిన పిదప భారతదేశం మరింత వేగముతో శ్రేయోరాజ్య స్థాపనవైపు పరుగిడుచున్నది ఇదే వేగం మరియు దీక్షతో కార్యక్రమం సాగినచో అనతి కాలములోనే ప్రపంచములో ఆదర్శదేశముగా మన దేశము తయారు కాగలదు

పాకిస్తాన్ వరదల్లో 60 మందికి పైగా మృతి?

పెషావర్, ఆగస్టు 17

డోబా ప్రాంతంలో ఘోరమైన వరదలవల్ల 60 మందిచని పోయారనీ అనుమానించ బడుతున్నది.

20 గ్రామాలు జలమునిగిపోయాయి. దాదాపు వెయ్యి ఇళ్ళు కొట్టుకపోయాయి. 10 లక్షల పైగా విలువగల ఆస్తినష్టమైనట్లు అంచనా వేయబడింది.

రాష్ట్రంద క్షిణ ప్రాంతాల్లోకూడా వరదలేర్పడ్డాయనీ తన్సి ప్రాంతములో అనేకులు మరణించారనీ అనుమానిస్తున్నారు.

(యు.పి.బి.)

హైకమాండుచే బొమ్మకంటివారి అపీల్లు తోసివేత

ఖమ్మంజిల్లాలో కాంగ్రెస్ ఎన్నికల వ్యవహారాలు

ఖమ్మం, ఆగస్టు 17

ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ ఎన్నికలకుసూర్చి ఎ.ఐ.సి.సి. ప్రత్యేక ప్రతినిధి శ్రీ ఎ. ఎం. థామస్ నిర్ణయాలకు కాదని హైకమాండుకు అపీల్‌చేసుకున్న ఖమ్మంజిల్లా ప్రఖ్యాత కాంగ్రెస్‌వాది శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావుగారి అపీళ్ళను కాంగ్రెస్ హైకమాండ్ త్రోసిపుచ్చినట్లు తెలిసింది

ఇందువల్ల పెనక శ్రీ థామస్‌గారు యించినట్లుగానే యీనెల ఆఖరువారములోనో లేదా వచ్చేనెల మొదటివారంలోనో ఎల్లాందుకాలూకా, గ్రామాలందు, సుధీర కాలూకా, మహోగ్రామందు కాంగ్రెస్ ఎన్నికలు జరుగుతాయి

శ్రీ బొమ్మకంటివారి అపీళ్ళపై హైకమాండు నిర్ణయంకోసం యీ ఎన్నికలు నిలిపివేయబడ్డాయి.

(ఎ.ఎన్.ఎస్.)

"ఈ చిందిన రక్తం ఊరకపోదు"

గోవాను సాధించి తీరుతామని నాయకుల నిశ్చయం: బెల్గాం, పూనాలలో మృతవీరులకు అంత్యక్రియలు

బెల్గాం, ఆగస్టు 17

"గోవా స్వాతంత్ర్యం కోసం సత్యాగ్రహవీరులు చిందినరక్తం వృథాపోదు. మిమ్మల్ని విరిగి మీదపడినా గోవా ఉద్యమం సాగవలసినదే" అనిఅఖిలపక్ష గోవా విమోచన సమితి కార్యదర్శి శ్రీ జయంతరావు తిలక్ గత రాత్రి మృత సత్యాగ్రహుల అంత్యక్రియలపై ఏర్పాటైన బహిర్మండమైన సమావేశంలో మాట్లాడుతూ ఉద్ఘాటించారు.

బెల్గాంలో విజయవాడ సత్యాగ్రహి చిరంజీవి ఎస్ ఎస్ రావు, బాపూలాల్ హోటెల్‌వాలా (శుభ్యభారత్), నాథుజాజీరావు కాంబ్లే (నాగపూర్)ల భౌతిక కాయాలకు గత రాత్రి అంత్యక్రియలు జరిగాయి. వీరంతా కానిల్‌రాల్ ప్రాంతం నుండి సత్యాగ్రహంచేసి నేలకొరిగినవారే. ఈ అంత్యక్రియలకు 20 వేలమంది హాజరయ్యారు. బెల్గాం నగరమంతటా నిన్న హర్తాల్ జరిగింది.

ఒక్క కానిల్‌రాల్ వైపునే పోర్చుగీసు రాక్షసులు కాల్పులకు 14 మంది ఆహుతి అయినట్లు లెక్కించబడింది.

కిరసనాయిలుతో సత్యాగ్రహి దహనం!

పాల్సే-అశోండా సరిహద్దు వద్ద పోర్చుగీసు కాల్పులకు చనిపోయిన వారిపేర్లు పన్నాలాల్‌యాదవ్ (రాజస్థాన్), హనుమంతయ్య తంగుట్ట, కన్నబసవయ్య గజేంద్రగడ్ (గడగ్)లని సావంత్వాడిలోని గోవా ఉద్యమ కార్యాలయానికి తెలిసింది.

శ్రీ పన్నాలాల్‌యాదవ్ ఒకదేవాలయమెక్కి జాతీయపతాకాన్ని ప్రతిష్ఠించారు. పోర్చుగీసు అధికారులు పతాకాన్ని లాగివేయమని కోరారు గాని ఆ సత్యాగ్రహివినలేదు వెంటనే దేవాలయ శిఖరంమీద ఉన్న పన్నాలాల్‌మీద కాల్పులు జరిగాయి పిమ్మట నేలపైబడిన ఆ కళేబరాన్ని తీసుకొని పోర్చుగీసు అధికారులు కిరసనాయిలు, కొబ్బరిపెంకులతో తగులబెట్టారు మిగిలిన ఇరువురి శవాలు ఇంకా కానరాలేదు.

అహ్మదాబాద్‌లో కూడా నిన్న పూర్తిహర్తాల్ జరిగింది. బొంబాయి, అహ్మదాబాదుల్లో పికెటింగులు, సభలపై నిషేధాజ్ఞలు జారీ చేయబడ్డాయి కూడా. పరిస్థితి విషమించకుండా పోలీసులు జాగ్రత్తలు వైకొంటున్నారు

డా॥ సుందరం వివరణ

శ్రీ బిఠాలే ఇట్టు గోవా సరిహద్దు దాటుకున్నట్లు దూసరిహద్దుల్లో నేడున్న డా॥ లంకసుందరం (ఎం పి) నిన్న బెల్గాం; బొంబాయిల మీదుగా ఢిల్లీ వెళుతూ వీరవనిత శ్రీమతి సుభద్రాబాయి సాగర్ చనిపోవలేదని తెలిపారు కాల్పులవల్ల సత్యాగ్రహులు జడియలేదనీ ఎవరూకూడా సత్యాగ్రహం జరపకుండా వెనుదిరగ దిలవడంలేదనీ అయినఅన్నారు. నాగపూర్‌కు చెందిన శ్రీమతి శాంతారావు తనభర్తతో పనిపడ్డతో సత్యాగ్రహంచేసి క్షతగాత్రయై తిరిగి వచ్చినదని డా॥ సుందరం చెప్పారు. ఆయన ఢిల్లీవెళ్ళి అధికారులకు అన్ని వివరాలూ తెలుపుతారు ఆగస్టు 22న ఎం. పి. ల జట్టు సత్యాగ్రహాన్ని గురించి కూడా ఢిల్లీలో ఆయన ఎం. పి-ల సమావేశం ఏర్పాటు చేస్తారు.

సత్యాగ్రహం వివరాలు

బాంబాపద్ద గోవా అధికారుల కాల్పులకుగురై 'చనిపోయిన నుగ్గురు సత్యాగ్రహులు కర్నాల్‌సింగ్, బుధుకర్ దాఖల్, రాజాభాన్ మనకర్‌ల కళేబరాలు అంత్యక్రియలకై బొంబాయికి పంపబడుతున్నాయి గోవా విమోచన సమితి ముందు కార్యక్రమాన్ని నిర్ణయిస్తున్నారు. సత్యాగ్రహులు మాత్రం విడుదల నానరే గోవాలో ప్రవేశించవలసినదే నని సావంత్‌వాడి ప్రాంతాల కూడుతున్నారు.

దోబామార్గు సరిహద్దు వద్ద మరి కొందరు సత్యాగ్రహులు మరణించినట్లు, కొందరు కానరానట్లు వార్తలు నేడు చేరాయి.

శ్రీ బుధు దండావతేనాయకత్వాన 1500 సత్యాగ్రహులతో ఒకజట్టుబయలుదేరింది. ఈజట్టుకు సత్యాగ్రహం జరుపవలసని విమోచనసమితి ఆదేశించిందిగాని శ్రీ దండావతే గోవాప్రవేశించాలనే నిశ్చయించుకొని ముందడుగు వేస్తున్నట్లు తెలుస్తున్నది. క్షతగాత్రులయినవారికి డా॥ లంకసుందరం వచ్చి మరబెంగాల్ ఫార్వర్డ్‌బ్లాకు నాయకుడు ధోన్‌భామిక్‌లు ఎంతో సేవచేశారు. "ఇండియాలో 36కోట్లమంది ఉన్నారు. కొందరుప్రాణత్యాగం చేయవలసి వచ్చినానరే, గోవా ఇండియాకుచెంది తీరుతుంది "అని శ్రీభామిక్ అన్నాడు.

పూనాలో కొందరికి అంత్యక్రియలు

కాండా సరిహద్దులో కాల్పులవల్ల చనిపోయిన ముగ్గురు సత్యాగ్రహులు కర్నాల్‌సింగ్, చౌధురీ, ఠాకుర్‌ల భౌతికకళేబరాలకు నేడు పూనాలో అంత్యక్రియలుజరుపబడ్డాయి-నిన్న ఈ శవాలను బొంబాయి చేర్చాలని అనుకున్నారు. ఈ అంత్యక్రియలకు ముందు బహిర్మండమయిన పికెటింగు జరిగింది-

దామన్ సరిహద్దులో

దామన్ సరిహద్దులో చనిపోయిన కళేబరాన్ని సత్యాగ్రహి కళేబరాన్ని సమీప గ్రామస్థులకు పోర్చుగీసు అధికారులు అంటకట్టారు. బహిర్మండమయిన పికెటింగుతో గోవాలంలో ఆ సత్యాగ్రహికి అంత్యక్రియలు జరుపబడ్డాయి ఈతడు దామన్ జైలులో గాయాలవల్ల చనిపోయాడు, ఇతనిపేరు అమృతలాల్ సర్దేశాం (మోర్దన్‌విడూన్), ఈశ్వర్‌లాల్ దేశాయిఅను మరో సత్యాగ్రహి పరిస్థితి తీవ్రంగా ఉందనీ ఆయనకు వైద్యసహాయానికై డాక్టర్లను నడ్పలయి చేయడానికి అనుమతించాలనీ దామన్ సహాయక సమితి కార్యదర్శి హనుమన్ దేశాయ్ పేరు ప్రధానినెహ్రూకు టెలిఫోన్‌ద్వారా తెలిపారు.

భారతీయ పోలీసులువాపి-దామన్ రోడ్డుమీదుగా సత్యాగ్రహులను పోనీయలేదు అందువల్ల బారదలో నుట్టల మీదుగా వారు నడిచివెళ్ళారు- వీరిని చూడగానే పోర్చుగీసువారు కాల్చారటగాని వీరు కొండపలుపుల్లో స్లోపులో ఉన్నందున ఎవ్వరికీ తగలలేదని తెలుస్తున్నది.

(యు. పి. బి)

బెల్లంపల్లిలో ఆగస్టు 15

పలుచోట్ల శ్రీ జె. వి, శ్రీమతి లక్ష్మీబాయిగార్ల ఉద్బోధ

బెల్లంపల్లి, ఆగస్టు 17

హైద్రాబాద్ పి-సి-సి అధ్యక్షులు శ్రీ జె వి. నర్సింగరావు, విద్యాశాఖ ఉపమంత్రిణి శ్రీమతి సంగం లక్ష్మీబాయిగార్లు స్వాతంత్ర్య దినోత్సవం నాడు బెల్లంపల్లికి రాగా వారికి ఘనస్వాగతమీయబడింది. స్టేషన్ నుండి కోలాహలంతో వారిని విద్యార్థులుపౌరులుతోరేగింపుగా ఆంధ్రూస్ స్మారకక్లబ్ వరకు తీసికొనిపోయారు అక్కడ శ్రీమతిలక్ష్మీబాయి జాతీయపతాకోత్సవం జరిపారు.

పతాక వందనసభలోమాట్లాడుతూ శ్రీమతి లక్ష్మీబాయి జాతీయ జాయకల ఆదర్శాలను అనుసరించవలసిందిగా ఉద్యోగిం చింది. ఆదిలాబాద్ జిల్లాకు ఉజ్జ్వల భవిష్యత్తు ఉన్నదని ఆమె పేర్కొన్నది

పిమ్మట క్లబ్‌లో పింగళాగ్ అటను సందర్శించి పి-సి-సి అధ్యక్షులు ఉపమంత్రిణిగార్లు స్థానిక మిషన్ మిడిల్ స్కూలుకు వెళ్ళారు. విద్యార్థులక్కడ సంగీతనృత్య ప్రదర్శనతీర్చారు.

తర్వాత వీరు కాంగ్రెస్ కార్యాలయానికి వెళ్ళారు. అక్కడ శ్రీ జె-వి నరసింగరావుగారు జాతీయపతాకాన్ని ఎగురవేశారు మహాత్మాగాంధీజీ జీవప్రమాణవిగ్రహాన్ని ఆవిష్కరించిఆయన నూతన కాంగ్రెస్ భవనానికి శంకుస్థాపనకూడా కావించారు ఆ పనుకు వీరు బెల్లంపల్లి ఇస్టీల్‌లోనికివెళ్ళి అక్కడ మరొక గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. సత్యాహింసలకు సరిలేని స్వాతంత్ర్యదిన ప్రాముఖ్యాన్ని గురించి జాతీయాభివృద్ధి కార్యక్రమాలనుసరించి ఆయన ప్రజలనుద్బోధించారు

సాయింత్రం జరిగిన బహిరంగసభలో శ్రీ జె-వి, శ్రీమతి లక్ష్మీబాయిగార్లు పంచవర్ష ప్రణాళికనుగూర్చి వివరించారు.

ఆరోజునే ఇరువురూతిరిగి హైదరాబాద్‌కు వెళ్ళిపోయారు. (యూ-పి)

శ్రీవంత్ ఇందూరు రాక రద్దు

ఇందోర్, ఆగస్టు 17

కేంద్ర హోంమంత్రి శ్రీ గోవింద వల్లభపంత్ యీరోజయం మహారాజా యశ్వంతరావు ఆసుపత్రి ప్రారంభోత్సవానికి యిక్కడికి రావలసి ఉండిగాని తీవ్ర వర్షాలవల్ల ఇందోర్ వద్ద విమానాశ్రయం దెబ్బతిన్న కారణంగా తనరాకను రద్దుచేసుకొన్నారు.

(యు. పి. బి)

ఆహార రంగంలో ప్రగతి

మంత్రి డా॥ చెన్నారెడ్డిగారి అభిభాషణ

విశాఖపట్నం, ఆగస్టు 17

విశాఖపట్నంలో ఆగస్టు 15 తేదీన ఉత్సవం జరిగిన సందర్భంలో హనుమాన్ జాగీరాదు ప్రభుత్వ వ్యవసాయమంత్రి డా॥ యం చెన్నారెడ్డిగారు గత ఎనిమిది సంవత్సరముల కాలం లోపల సస్యమును, ఆహార రంగాలలోనేగాక పారిశ్రామిక రంగంలో కూడా దేశం గణనీయమైన ప్రగతి సాధించిందని ప్రజల కార్యదీక్ష, సహకార ద్వారానే ఈ మార్పు రాగలిగింది. కాని దేశాన్ని ఇంకనూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నవి ప్రజలు ఈ సమయంలోనే కట్టిగా నిలబడాలి. పేదరికం, నిరక్షరాస్యతవంటి అడ్డంకులు కాలాఉన్నప్పటికీ 8 పంచవర్షాల కాలంలోనే మనదేశం సాధించిన ప్రగతిని చూచి ప్రపంచజాతులన్నీ సంభ్రమాశ్చర్యాలు పడుతున్నవనీ ఉద్ఘాటించారు.

ప్రపంచంలో సుస్థిరశాంతిస్థాపనకై పండిత జవహర్‌లాల్ నెహ్రూ చేసిన కృషికిగాను ఆయన నెహ్రూకుజోహార్లు అర్పించారు. మహాత్మాగాంధీ నాయకత్వాన అహింసాబీజం మనదేశానికిస్వరాజ్యం సంపాదించిపెట్టి ఉండడమేగాక అనతి కాలంలోనే శాశ్వతశాంతి ప్రపంచజాతులలో సౌభ్రాతృత్వం కూడా నెలకొల్పగలదని డా॥ రెడ్డిగారన్నారు

గోవాసమస్యను గూర్చి మాట్లాడుతూ, భారతజాతిపితమాపిన అహింసామార్గంనుంచి తప్పిపడవడం జరగదు గనుక అహింసద్వారానే గోవా స్వాతంత్ర్యం సాధింపబడుచుందని ఆయన అన్నారు

ఈ దేశంలో విదేశీ ప్రభుత్వానికి కూడా స్థానంలేదు. పుదుచ్చేరిలో స్థానిక అధికారుల ఆదుకు జాడలను పోర్చుగీసు అధికారులు కూడా అనుసరించడంలోవారికి ఇదేచుంచినట్లయం. ఒకటి రెండు నెలలలో గోవాకు స్వాతంత్ర్యం రావడము తథ్యం ఇందుకు అన్నిత్రివిధాలా సహాయపడవలసిందన నేను భారత ప్రజలందరికీ వినతిచేస్తున్నాను అని రెడ్డిగారన్నారు.

చారిత్రకమయిన ఆగస్టు 15 తేదిన పవిత్రమైంతా సుభప్రదమయిన జీవితం కారణ మునంపాలుయిన శాంతంకలయిన, మహనీయమయిన భరతవర్షాన్ని నిర్మించడానికి దీక్షతీసుకొనవలసిందిగా డా॥ రెడ్డిగారు వినతిచేశారు.

ఆగస్టు 19న గోవా దినం జరపండి

అఖిలపక్ష గోవావిముక్తి సంఘాధ్యక్షుని విజ్ఞప్తి

సావంత్‌వాడి, ఆగస్టు 17

అఖిలపక్ష గోవా విముక్తి సంఘాధ్యక్షులు శ్రీ కె-ఎం- జెథే కేడోక్ పత్రికా ప్రకటన కాబిస్తూ ఆసేకు శీతాలం ఆగస్టు 19 వ తేదీ శుక్రవారం నాడు గోవా సత్యాగ్రహ సమరంలో అమరులు కాసిన వీరులపట్ల సంతాప సూచకంగా గోవాదినం ఆచరువలసిందని విజ్ఞప్తి చేశారు. ఆరోజున పూర్తి హర్తాల్ జరిపి ప్రదర్శనలు పికెటింగులు, సమావేశాలు నిర్వహించవలసిందని ఆయనకోరారు.

(యు-పి-బి-)

లేఖావళి

30-42 గ్రేడు ఉపాధ్యాయులు అర్యా!

30-42 గ్రేడు పొందుచున్న ఉపాధ్యాయులు తమ కుటుంబ వ్యయములకు తట్టుకోలేక అప్పులుతెచ్చి కుటుంబపోషణము చేయుచున్నారు. తిరిగి ఋణము చెల్లించుటకు ఈవీరఉపాధ్యాయులు బాల కష్టనష్టములకు లోనగుచున్నారు. ఉపాధ్యాయులు ఎప్పుడైతే సంతోష సంతృప్తికరమయిన జీవితము కడుపుదుకో, వారి ఆర్థిక పరిస్థితులు బాగుపడుటకో అప్పుడే సక్రమమయిన పద్ధతులపై పోతపరుగుతుంది. కాబట్టి విద్యాశాఖాధికారులు ఈవీరఉపాధ్యాయుల యెడ దయచలచి (30 42)గ్రేడు రద్దుచేస్తూ దానికే (42-54)గా మార్చి అప్పులబాధ నివారణచేయగలరని ప్రార్థన 1953 సం॥ నుండి మిడిల్ పరీక్ష ఉత్తీర్ణులైన ఉపాధ్యాయులకు కొందరికి 42-54 మరి కొందరికి 30-42 గ్రేడును యివ్వబడుచున్నది. కాబట్టి ఈ అన్యాయమును పరిశీలించి ప్రతివారికి 42 54 గ్రేడు యివ్వగలందుకు మా ప్రార్థన.

ఇట్లు

చిక్కముఖముతో కోరు ఉపాధ్యాయులు

జిల్లా మహబూబ్‌నగర్ | 11-8-55

గోపతి గ్రామపోస్టాఫీసు అర్యా!

ఖమ్మం తాలూకా గోపతి గ్రామములో ఉన్న పర్మనెంటు బ్రాంచి పోస్టాఫీసుకు పోస్టుమాస్టరు, రన్నపనకు పెద్దమునగాల కాపురస్తులను నియమించినారు. పెద్దమునగాల ఈ గ్రామమునకు రెండున్నర మైళ్ళ దూరములో ఉన్నది పోస్టుమాస్టరుగారు యెప్పుడో ఒకసారివచ్చి అకౌంటు పారములు తీసుకవెళ్ళి తనస్వగ్రామంనుంచి బ్యాగ్ పంపించుకొనుట

ఈ గ్రామము మోటా దీనక్రింద కూడుకొని వారు గ్రామములు ఉన్నవి. వీరు గ్రామస్థులు మనియార్డరు చేయుటకు, కవర్లు, కార్డులు కొనుటకు వచ్చి పోస్టుమాస్టరు లేకపోవుట వృథాగా వెళ్ళుచున్నారు. దీనివల్ల ప్రజలకు నష్టం, ప్రభుత్వానికి ఆదాయం కల్గుతుందని గోలకొండ పత్రిక ద్వారాలోగా తెలియజేసినప్పటికి ఇంకనూ ఎటువంటిచర్య తీసుకోలేదు.

ఇప్పటికైనా పోస్టల్ అధికారులు వెంటనే చర్యతీసుకొని పోస్టుమాస్టరుగారు సరిగా అనిసుకువచ్చి ప్రజల అవసరములను తీర్చునట్లు చూడవలయునని కోరుచున్నాము.

ఇట్లు

గోపతి గ్రామస్థులు

బి. ఎస్. రెడ్డి సి. కోటమూర్తి

ఎ. గోపాల్ రావు

ఖమ్మం | ఆగస్టు 4

'అజాద్ హైద్రాబాద్' పట్టుదల ఏమైంది?

ఆగతే సాలాజార్ మూరత్వానికికూడా పట్టగలదని శ్రీ బిందూ

మోమినాబాద్, ఆగస్టు 17

"చారిత్రకంగా వస్తున్న కార్యకారణాలన్నివ్వరూ ఆదరాలరు. గోవాను విముక్తం చేయాలని భారతదేశం నిశ్చయించుకుంది. జేడోరేపో అది జరిగి తీరుతుంది. హైద్రాబాద్‌కూడా 1947 లో స్వాతంత్ర్యముంటూ పోరాడింది తర్వాత ఏమి జరిగిందో మీ కందరకూ తెలుసు. కాని గోవానమస్య విషయమైనది. భారత ప్రభుత్వమే దాన్ని పరిష్కరించాలి. సాలాజార్ ప్రభుత్వం త్వరలోనే అంతమొందగలదు అని భావిస్తాం" అని రాష్ట్ర హోం మంత్రి శ్రీ బి-జి బిందూ నిన్న యిక్కడొక సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు ఆయన గోవా మృతవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు

భారత జాతిపిత బాపూజీ చూపిన శాంత్యహింసా పథంలో భారతదేశం అంతర్జాతీయంగా ప్రధాన స్థానంవహించిందనీ మన సరాళ మన సిద్ధాంతాలకు చిహ్నమనీ మనం యీ సిద్ధాంతాలకు కైదోలగక అమలుపరిస్తే జయం తథ్యమనీ శ్రీ బిందూ అన్నారు

ఖద్దరు పాగీస్తానిన్నగూర్చిచూట్లాడుతూ ఆయన కళ్ళువ పెట్టుబడితో ఎక్కువ మందికి జీవనోపాధి చూపగల ఖద్దరు పరిశ్రమనుమించిన పరిశ్రమ వేరులేదన్నారు. గ్రామాభ్యుదయమే జాతీయాభ్యుదయ కారణ వ్యవసాయాభివృద్ధి, కుటీర పరిశ్రమాభివృద్ధికి పూనుకోవాలనీ పెనుకబడిన వారినుద్ధరించాలని ఆయన కోరారు

వర్భణిలో

శ్రీ బిందూ వర్భణిలో ఒక బహిరంగసభయందు ప్రసంగిస్తూ ఆవడిలోని వాస్తవవాద తీర్మానం ఎన్నికల నినాదమని చిత్రిస్తూన్న ప్రజలను పెడదారి పట్టించజూస్తున్నవారిని నిరుత్సాహపరిచారు. సర్వోదయమే మన సామ్యవాదం వ్యక్తి ప్రధానమా సమాజ ప్రధానమా అన్నప్రశ్నకు మనం సమాజప్రధాన్యాన్నే అంగీకరిస్తాం. ఇదొకరకపు సోవలిజం అని బిందూ అన్నారు ఉత్పత్తి విధానాలన్నీ ప్రభుత్వాధీనం లోఉండి సమాజ శ్రేయస్సుకు వాటిని వినియోగించడమే జవడి తీర్మానంలో పేర్కొనబడిందన్నీయా సామ్యవాదరీతి వ్యవస్థలో ప్రభుత్వ పరిశ్రమలు, ప్రయివేటు పరిశ్రమలు కూడా ఉంటాయనీ బిందూ అన్నారు. పరిశ్రమలకు జాతీయం చేసేప్పుడు నష్టపరిహారం ఇవ్వాలని రాజ్యాంగంలోతీర్మానించుకున్నాం. ఇప్పుడుకాదని ప్రతిపక్షాలు వాదిస్తున్నాయి. ఆ నిర్ణయాన్ని మార్చుకోలేరింది పార్లమెంటు మాత్రమే అలా గీర్ణయిస్తే దేశంలో అశాంతి పెల్లుబుకుతుంది. ప్రభుత్వం దాన్ని అణిచేందుకు బలాన్ని ఉపయోగించాల్సివస్తుంది పైనా లో,

రాష్ట్ర ప్రభుత్వపు 2 కోట్ల ఋణం

ఒక్క రోజులోనే కోటివరకూ వసూలైనదట

హైద్రాబాద్, ఆగస్టు 17

నిన్నటితో ప్రారంభమైన హైద్రాబాద్ ప్రభుత్వపు రెండుకోట్ల ఋణ ఋణానికి అప్పుడే ఒక కోటి రూపాయలు సేకరింపబడినట్లు తెలియవచ్చింది.

ఈ ఋణానికి విశాఖపట్నం అగస్టు 31లోగానే ఇవ్వాలి. జవహరిలాలు రెండుకోట్లుదాకా లభించవచ్చునని భావించబడుతున్నది

రాజప్రముఖ్ నిజాం కూడా యీ ఋణానికై ప్రభుత్వానికి విశాఖపట్నం డాకి తన అంగీకారాన్ని తెలియజేశారు

ఈ ఋణానికి 4శాతవడ్డీ ఉంటుంది రు 99 కట్టితే వంద రూపాయలుగా లెక్కింపబడుతుంది 1967 లో ఇది తిరిగి చెల్లింపబడగలదు (యు-పి-ఐ)

రష్యాలో అలాగే జరిగింది ప్రజాస్వామ్యానికి ఆర్థికమాత్య సర్వశక్తిమైన యీ పద్ధతికి ఇండియా ఒడంబడదు అని బిందూతమప్రసంగంలో తెలిపారు.

'రాష్ట్రపతి నిలయం' మరమ్మత్

5 లక్షల ఖర్చుతో క్రొత్త ఏర్పాట్లు

హైద్రాబాద్, ఆగస్టు 17

మీకు తెలుసునా?

హైదరాబాద్ స్టేట్ బ్యాంక్.

రు. 100/- రు 500/- రు. 1000/- రు 5000/- విలువగల

3 సంవత్సరముల క్యాష్ సర్టిఫికెట్ల మీద సంవత్సరానికి 3 1/2 % ఆకర్షణీయమగు వడ్డీ యిస్తూవున్న సంగతి,

ఇతర వివరములకు

స్టేట్‌బ్యాంకు యొక్క ఏ బ్రాంచి కైనను వ్రాయవచ్చును

కె. పి. ఆర్. మీనన్,

మేనేజింగ్ డైరెక్టర్.

మీవివాహిత జీవితము సుఖముగా

నున్నదా?

లేకున్న.....

మీరు స్వయముగా ప్రఖ్యాత డాక్టర్ చోహాన్ సలహాలను పొంది సమస్త రోగములనుండి విముక్తి పొందండి. వీరు అన్నిరకముల బలహీనతకు (నపుంసకత్వము, యింద్రియ నష్టము, నిద్రాస్థలనము, అతిమూత్రము, మరియు సమస్త క్లిష్ట స్త్రీవ్యాధులు మొదలగు) వాటిని గ్యారంటీగా చికిత్సచేయుదురు.

రహస్య వ్యాధులకు రహస్య చికిత్స

సమయములు ఉ॥ 8 గం॥ 1 వరకు. సా॥ 4గం॥ 9 గం॥వరకు.

కుల్‌దీప్ మెడికల్ హాల్

వాంపల్లిచమన్ సయాద్యభ్యాంగా ఎదుట హైదరాబాద్.

3 వ సంయుక్త వారము.

ప్రతిపాట, ప్రతి ఘట్టము మిమ్ముల ఆనందపరచు చిత్రము.

ఫిల్మ్‌స్తాన్ లిమిటెడ్ వారి

"ముసీంజీ"

తా॥ నళిని జయవంత్, దేవానంద్, నిరుపరాయ్, ప్రాణ్, అమిత, యస్. యం. పూరి.

దర్శకత్వము సుబోధ్ ముఖర్జీ.

అశోక్ హైద్రాబాదు.

Trupix.

ఆగస్టు 19 వ తేది శుక్రవారము

గొప్ప విడుదల.

ప్రేమాభిమానముల పరిణామములను చిత్రించుతూ వర్తమానకాలపు అధికారములపై చిహ్నపూర్వకమైన ప్రతిబింబమును ప్రసరింపజేయుగాథ.

బిమల్‌రాయ్ సమర్పించు

'అమానత్'

తా॥ భారత్‌భూషణ్, చాంద్ ఉస్మాని, ప్రాణ్, అచల, ఆశామాథుర్, కన్నియలాల్.

ప్యాలెస్ కమల్

హయిద్రాబాదు హయిత్రాబాదు

[Trupix] శ్రీ సినికార్పొరేషన్ రిలీజ్

ఆగస్టు 20 వ తేది సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.

శారద ప్రొడక్షన్స్ వారి

"ఊంచీహవేలీ"

తా॥ నిరూపరాయ్, కరణ్‌దివాన్, లలితాపవార్, భగవాన్, యశోదరకట్జు.

నిర్మాతదర్శకులు, ధీరుభాయ్‌దేశాయ్.

రాయల్ కృష్ణా మనోహర్

హైద్రాబాద్. హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేటిరాత్రి, "లగన్" నేటిరాత్రి, "చాందినిచౌక్"

గిరిజ సినీ రిలీజ్.

గోవామృతవీరులకు రాజ్యసభ జోహార్లు

న్యూఢిల్లీ ఆగస్టు 17

నిన్నటినుండి సమావేశ మౌతున్న రాజ్యసభ గోవా విమోచన సత్యాగ్రహ మృతవీరులపట్ల సంతాపాన్ని వెలిబుచ్చుతూ ఆరగంట సేపు వాయిదా వేయబడింది.

ఇంతకుముందు సభా నాయకుడైన హోంమంత్రి శ్రీ పంతులు ఒక ప్రకటన చేస్తూ నిరాయుధులైన శాంతియుత సత్యాగ్రహులపై పోర్చుగీసు మిలటరీ కాల్పులు కిరాతక కృత్యాల కంటె హీనమైన వన్నారు. భారతదేశం శాంతియుత విధానాన్ని అనుసరిస్తుందని, పోర్చుగీసు చర్యను నాగరిక ప్రపంచం ఖండిస్తుందనే ఆశాభావం వెలిబుచ్చారు.

అధ్యక్షుడు డా॥ రాధాకృష్ణన్ పంతులు అభిప్రాయాలతో ఏకీభవిస్తూ, రక్త, నరాలతో నాక మనుష్య హృదయాలతో పోర్చుగీసు నవాలును స్వీకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

తరువాత సభ్యులు రెండు నిమిషాల పాటు నిలబడి మృతవీరుల సంస్మరణం జరిపారు. తరువాత శ్రీ ఘోష్ (పి ఎస్.పి.) సూచనపై సభ అరగంట సేపు వాయిదా వేయబడింది.

మరాట్వాడా నిమ్నజాతి సమాఖ్య రద్దు

నాయకులతోసహా 1500 మంది కార్యకర్తలు కాంగ్రెసులో చేరిక

హైదరాబాద్, ఆగస్టు 17

మరాట్వాడా నిమ్నజాతిసమాఖ్య అధ్యక్షుడు శ్రీ కృష్ణకుమార్ మానె, కార్యదర్శి శ్రీ నారాయణరావు సాగర మరి ఏడుగురు ప్రముఖ కార్యకర్తలు తమసంస్థను రద్దుచేసి కాంగ్రెసులో విలీనంచేస్తున్నట్లు ప్రకటించారు.

హైద్రాబాద్ నిమ్నజాతిసమాఖ్య నాయకుడు శ్రీ కె హెచ్ కృష్ణమూర్తి యిక్కడకువచ్చారు. సుమారు 1500 మంది నిమ్నజాతిసభ్యులు కాంగ్రెసులోచేర నిర్ణయించుకొన్నారు. ఈసమాఖ్య యికనుండి కాంగ్రెసులోనే సాంఘిక నిమ్నజాతిసమాఖ్యగా పనిచేస్తుంది. శ్రీ మూర్తి, పాగా రావు॥ అంబేద్కర్‌ను విమర్శిస్తూ ప్రసంగించారు. ఈసభ్యులు కాంగ్రెసుసభ్యత్వ ఉద్యమాన్ని ప్రారంభిస్తారని శ్రీ మూర్తి అన్నారు.

పుస్తకదానఉద్యమం

విద్యామంత్రి ఎక్కోటేచే ప్రారంభం

సికింద్రాబాద్, ఆగస్టు 16

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ గోపాలరావు ఎక్కోటె నిన్న సీతాఫల్‌మండిలో, ఒక పరకాలయం, గ్రంథాలయానికి ప్రారంభోత్సవంచేస్తూ పుస్తకదాన ఉద్యమాన్ని ప్రారంభించారు.

పుస్తకాలు స్వేచ్ఛగా ప్రవహించడంవలనే గ్రంథాలయోద్యమం పెంపొందించబడగలదని, కేవలం అలంకారాలను అలంకరించడానికే గ్రంథాలు ఉపయోగించబడరాదని విద్యామంత్రి అన్నారు. వాటిని పూర్తిగా వినియోగించాలంటే నిరంతరం అవి చలనంలో వుండాలి.

దేశంలోని వయోజనవిద్యకు గ్రంథాలయాలు, పరకాలయాలు చాల అనుకూలమైనవని మంత్రి అన్నారు

సికింద్రాబాద్ మేయర్ శ్రీ ఎ. రంగపాండు సమావేశానికి అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ డి విశ్వేశ్వరరావు నివేదికను చదివారు.

నగరంలో ప్రాంతీయ ఆహారపరిశోధనశాల

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో ఏర్పాటుకు తలంపు

హయిద్రాబాద్, ఆగస్టు 17

అఖిల భారత భూసారపరిశోధన సంస్థ-ముఖ్యంత్రి హయిద్రాబాద్‌లో ఒక ప్రాంతీయ పరిశోధనాశాల ఏర్పాటు చేయబడుతున్నట్లు తెలుస్తున్నది.

ఈ లేబరేటరీ ఆహార పరిశోధనకు వినియోగించబడుతుంది.

ఇందుకొరకు ఉస్మానియా విశ్వవిద్యాయావరణలోని 3 ఎకరాల భూమిను రాష్ట్రప్రభుత్వము కేంద్ర ఆహార వ్యవసాయమంత్రిత్వ శాఖకు స్వాధీనంచేసింది. (యు పి ఐ)

హైద్రాబాద్ సత్యాగ్రహుల జట్టు

ఇంకా గోవా సరిహద్దు చేరలేదట

హయిద్రాబాద్, ఆగస్టు 17

ఉభయనగరాలనుండి ఆగస్టు 12 న గోవా సత్యాగ్రహానికై బయలుదేరెళ్ళిన 82 మంది సత్యాగ్రహులజట్టు ఇంకా గోవా సరిహద్దుకుచేరుకోలేదనీ ఈవేళకే యీ జట్టుసావంత్‌వాడి మీదుగా గోవా సరిహద్దుకు నడుస్తున్నదనీ అఖిలపక్ష గోవా విముక్తి సంఘం హయిద్రాబాద్‌శాఖ కన్వీనర్ శ్రీజి గోవిందసింగ్ యీవేళ పూనానుండి ఒక తంతిద్వారా తెలిపారు. గోవా సత్యాగ్రహోద్యమ కార్యాలయంలో నాయకులతో సమావేశించేందు కాయన బస్తీకం పూనాలోఉన్నారు.

హయిద్రాబాదు సత్యాగ్రహులు నిన్న బెల్గాంనుండి సావంత్‌వాడి చేరుకున్నారు. నేడు వీరు గోవాసరిహద్దుకు వెళ్ళుతున్నారు సత్యాగ్రహోద్యమపు హైకమాండు ఆదేశాలమేరకు వీరి కార్యక్రమము ఆధారపడి ఉంటుంది అని గోవిందసింగ్ తంతిలోఉన్నది.

అవసరమైతే హయిదాబాద్‌నుండి ఇంకాజట్లు సంపబడగలవు.

'సత్యాగ్రహం ఆపబడలేదు'

అఖిలపక్ష గోవా విముక్తి సంఘాధ్యక్షుడు, పరిముఖ మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకుడునగు శ్రీ కె ఎం కెథేకర్ ఒక ప్రకటనచేస్తూ సత్యాగ్రహం ఆపివేయబడిందన్న వార్త అసత్యమన్నారు. చాందారంగంలో సరిహద్దుల్లోఉన్న కమిటీ ప్రతినిధులుమాత్రం ఇంకా అనేకమంది సత్యాగ్రహులుసరిహద్దుకు చేరనందున ఆనాటికి (ఆగస్టు 15) సత్యాగ్రహం ఆపివేసినట్లు పత్రికలింకా లేగాని సత్యాగ్రహులందరూ చేరినతర్వాతసత్యాగ్రహంచేయాలన్న నిశ్చయమేఉన్నదని ఆయన వివరించారు. ముందు కార్యక్రమం విముక్తి సంఘ సభ్యులందరూ సమావేశమై తేల్చగలరని ఆయన అన్నారు.

[యు-పి-ఐ]

వివేకానంద హైస్కూలు ప్రారంభోత్సవం

హైద్రాబాద్, ఆగస్టు 17

హిమాయత్‌నగర్‌లోని సెంట్రల్ ట్యుటోరియల్ కాలేజి భవనంలో స్వామి వివేకానంద విద్యాసంస్థవారి హైస్కూలుకు ఆగస్టు 15న ప్రారంభోత్సవం జరుపుతూ కార్మికమంత్రి డా॥ జి-ఎస్- మేల్కోటే దేశంలో నిరక్షరాస్యతను నిర్మూలించాలంటే విద్యాజ్ఞానజ్యోతిని నిరుపేదలకు, హీనాతి హీనులకుకూడా అందజేయవలసి వుందనీ యిందుకు ప్రయివేటు పాఠశాలలను ప్రోత్సాహించాలనీ అన్నారు ఇటువంటి సంస్థలకు ప్రభుత్వం నుండి సహాయం లభించగలదనికూడా పేర్కొన్నారు.

స్వామి వివేకానందుడు భారతీయ సంస్కృతికి ప్రతిబింబం. అటువంటి పవిత్రమూర్తి పేరిట ఏర్పాటవుతున్న యీస్కూలు ఆయన ఆదర్శాలను నిలబెట్టి పోషించడానికి పాటుపడగలదని ఆశిస్తున్నాను అని డా॥ మేల్కోటే అన్నారు

ఇరుపూర్వం శ్రీ షెర్లన్ సంపాదకత్వానవెలువడే సాంస్కృతికజ్యోతిష పక్షపత్రిక "జీవజ్యోతి"కి మంత్రి ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ ఎం ఎస్. సీతారామయ్య పత్రికను పూర్తి

ఉత్తర భారత వరద బాధిత నిధి

సేకరణకు ముఖ్యమంత్రి పూనిక

హైద్రాబాద్, ఆగస్టు 17

ఉత్తర భారతంలో విపత్కరమైన వరదల ప్రమాదంవల్ల నష్టపోయిన వారి సహాయార్థం రాష్ట్ర ముఖ్యమంత్రి డా॥ రామకృష్ణారావుగారు లేవదీసుండి నిధి సేకరణోద్యమాన్ని ప్రారంభిస్తారని తెలుస్తున్నది

హనుమజిల్‌లో రేపు సాయంత్రం 5 గంటలకు ఆయన యీ విషయమై ఉభయనగరాల ప్రముఖుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

సూడాన్ ఎన్నికల పర్యవేక్షణ

సోవియట్ ప్రతినిధి కమీషన్‌లోఉండాలని ఈజిప్టు సూచన

కైరో, ఆగస్టు 17

సూడాన్‌లో ఎన్నికలకు సోవియట్ యూనియన్ లేక యుక్రేయిన్ ప్రతినిధి "పర్యవేక్షక కమీషన్‌లో ఉండాలని" ఈజిప్టుప్రభుత్వం ప్రతిపాదించినది.

కమీషన్‌లో ఎవరుండాలనేవిషయమై ఈజిప్టు మరియు బ్రిటిషువైఖరిలలో భిన్నత్వంఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించినది.

సూడాన్ ప్రజలు స్వతంత్రంగా ఉండాలా, ఈజిప్టులో విలీనం కావాలా ఈఎన్నికలలో నిర్ణయించుకొంటారు

.....

రాష్ట్రాల పునర్నిర్మాణ కమిషన్

వచ్చే మాసాంతంలో నివేదిక-శ్రీ దాతార్ ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 17

రాష్ట్రాల పునర్నిర్మాణ కమిషన్ సెప్టెంబరు మాసాంతములోగా తనసిఫారసులను సమర్పించగలదని ఆశించబడుతున్నదని లోకసభలో ఒకప్రశ్నకు జవాబిస్తూ హోంశాఖ ఉపమంత్రి శ్రీ దాతార్ అన్నారు- కమిషను ఇంతవరకు 1,48,000 మెమోరాండములను స్వీకరించింది. 9,100 మందిని ఇంటర్వ్యూ చేసింది. కమిషన్ ఇప్పటికు ఇతర రాష్ట్రాలచేటిలోనూ పర్యటించవలసిన అవసరంలేదు.

ప్రభుత్వం కమిషన్ సిఫార్సుల్ని ఆమోదిస్తుందా అని ప్రశ్నించగా "ఆ విషయాన్ని ఎలా చెప్పగలం? అని ఉపమంత్రి అన్నారు.

శాంత ప్రసంగించారు

సెంట్రల్ ట్యుటోరియల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎం. వి నరసింహం కాలేజి నివేదికను చదివారు శ్రీ దివాకర్ల వెంకటావధానిగారు ప్రొ॥ మామిడి పూడి వెంకటరంగయ్యగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు

వినోద కార్యక్రమంతో సమావేశం ముగిసింది. (ఎ-ఎన్-ఎస్)

శాంతియుత విప్లవం, భూదానం

డా॥ మేల్కోటే ఉద్ఘాటన

గుల్బర్గా, ఆగస్టు 17

"భారత దేశ స్వరూపాన్ని మార్చగల ఒకేఒక శాంతియుత విప్లవం భూదానోద్యమం. దాని ప్రాముఖ్యాన్ని గుర్తించి ఎల్లరూ ఉద్యమం విజయానికి సాయశక్తులా పాటుపడాలి" అని రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ జి-ఎస్- మేల్కోటే యిక్కడ భూదాన కార్యకర్తల సమావేశములో మాట్లాడుతూ అన్నారు. డా॥ మేల్కోటే 14 వ తేదీన ఇక్కడికి వచ్చారు-

విదేశాల్లోని జీవన స్థితిగతులతో భారతదేశ జీవనస్థితిగతులను పోలుస్తూ ఆయన విదేశాల స్థాయిని తగ్గించేయత్నం జరగాలంటే జనోజీ ఉద్యమ సాఫల్యమే శరణ్యమన్నారు- భూదాన యజ్ఞం ప్రజల మనస్సుల్లో ఐకమత్యాన్ని, దేశభక్తిని, జీవించి ఒకరికు జీవించవలసియాలనే సిద్ధాంతాన్ని ప్రబలించేశాయని డా॥ మేల్కోటే పేర్కొన్నారు.

ఈ సమావేశానికి స్వామి రామానందతీర్థ, మాజీమంత్రి అన్నాధరావు వంకడి మున్నగువారు హాజరయ్యారు-

ఆయన ప్రభుత్వోన్నత పాఠశాలా భవనములో జరిగిన వర్తకుల సమావేశములో ప్రసంగిస్తూ ప్రభుత్వ జాతీయాభివృద్ధి యోజనానికి విరాళాలివ్వాల్సిందిగా విజ్ఞప్తిచేశారు-

గోవా సత్యాగ్రహులకు వీడ్కోలు

గోవా సత్యాగ్రహంలో పాల్గొనడానికి మహబూబ్ పి ఎస్-పి- కార్యకర్తలు బి-ఎస్- వసవిత్తి నాయకత్వాన గురు సత్యాగ్రహులు మహబూబ్‌నగర్ నుండి బయలుదేరినట్లు వార్త చేరింది. గుల్బర్గా రైల్వేస్టేషన్‌లో వారికి స్థానిక గోవా విముక్తి సంఘంవారు ఘనమైన వీడ్కోలిచ్చారు- వీరు బెల్గాంకెళ్ళారు వీరిలో ఇంటర్ సైన్స్ విద్యార్థి కూడా ఒకరున్నారు- డి-సి-సి-కార్యాలయంలో నిన్న జరిగిన సమావేశమందు గోవా నిధిసేకరణకు మున్నూరులీవకీల్ (ఎం-ఎల్-ఏ) అధ్యక్షతన గోవా విముక్తిసంఘం ఏర్పాటైంది-

మొత్తం ఇప్పటిగోవా సత్యాగ్రహానికి హైద్రాబాద్ రాష్ట్రంనుండి 500 మంది సత్యాగ్రహులు వెళ్ళారు- వీరిలో ఎక్కువమంది మరాట్వాడాకు చెందినవారు-

స్వాతంత్ర్య దినోత్సవం

గుల్బర్గా కలెక్టరు డా॥ వరదరాజ అయ్యంగార్ కలెక్టరేట్‌పై జాతీయ పతాకాన్ని ఎగురవేయడంతో ఆగస్టు 15 ఉత్సవం గుల్బర్గాలో ప్రారంభించబడింది- పోలీసు పెరేడ్‌లో కలెక్టరు వందనం స్వీకరించారు- అన్నిప్రభుత్వ భవనాలు, ఇండ్లపైన త్రివర్ణపతాకాలు ఎగిరాయి- (యు-పి-ఐ)

ద్విశక్తిగల

మోబిల్‌గ్యాస్

మీ కారు టేంకులో నింపుట మరవకండి!

GASOLINE

ఇది ఎగురుచున్న ఎఱ్ఱని గుఱ్ఱపు చిహ్నముగల బోటు దొరకులోరేది

స్టాండర్డ్ వాక్యూమ్ ఆయిల్ కంపెనీ

(కంపెనీ సత్యం వాస్తవ పరిమితము)

నేటిరాత్రి నేటిరాత్రి

మినర్వా మూవిటోన్ సమర్పణ

'కుందన్'

తా, సొరాబ్‌మోడి, నిమ్మి, సునిల్‌దత్.

జమ్‌ఖుద్ మహల్ & కమల్

హైద్రాబాద్. హైద్రాబాద్.

ప్యారడైజ్ సికింద్రాబాద్.

మధ్యభారత్ హెచ్. యస్. సి క్లాసులు చురుకుగా సాగుచున్నవి.

బి. కామ్. మరియు బి. ఏ తరగతులకు ఇంగ్లీషులోను మరియు అడ్వాన్స్‌డ్ ఎకౌంటెన్సి మొ॥ వాటిలో ట్యుటోరియల్ తరగతులు కూడ ప్రత్యేకింపబడినవి.

ఇప్పటికిని ప్రవేశములు గలవు.

సంప్రదించండి

ది హైద్రాబాద్ కమర్షియల్ కాలేజి

సైయమ్ పి. ఎ దర్గా,

నారాయణగూడ రోడ్, హైద్రాబాద్-(ద)

నేటిరాత్రి నేటిరాత్రి

అరుణ ఫిలిమ్స్ వారి

"అంతా-ఇంతే"

(తెలుగు)

దర్శకత్వం- ఆర్. యం. కృష్ణన్. సంగీతము - రామనాథ్.

తారాగణం శివాజిగణేశన్, లలిత, పద్మిని, రాగిణి, బాలయ్య మొదలగు వారు.

అజంతా టాకీస్ చౌదరి

క్లాక్‌టవర్, సికింద్రాబాద్ వరంగల్

చమ్రియా రిలీజ్,

7 వ సంయుక్త వారము

కృష్ణా పిక్చర్స్ వారి

"విజయ గౌరి"

(తెలుగు)

తారలు యన్ టి.రామారావు, రేలంగి, గుమ్మడి, లలిత, పద్మిని, రాగిణి.

రాజేశ్వర్ టాకీస్

సికింద్రాబాద్.

ఆలిండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.

రేడియో

హైదరాబాదు

శుక్రవారం, ఆగస్టు 19

411 0 మీటర్లు (730 కిలోసై)

ఉ॥ 6-50 * సుప్రభాత్ (భ) 6-55 కార్యక్రమ వివరణ, 7 00 (తె' వా), 7-15 వి పి రామమూర్తి, 7-45 రామకృష్ణతక్లా భజన్, గీత్, 8-00 (ఆం వా), 8-15 (హిం వా.), 8 30 రోషన్‌అలీ ఖయాల్, 8 45 వహీద్ ఖాన్ సితార్, 9 00 * ప్రసార సమాప్తి

మ॥ 12 30*కవాలి (భ), 12-50 (ఉ. వా), 1-00 మహిళా సమాజము వార్తాసమీక్ష కల్పిత సంభాషణము దమయంతి, చంద్రమతి రూపకము, వంటకములు గీతావళి డాలీ ప్రేమిలా పిళ్ళై, 1-45 నాదస్వరం (భ), 1 50 (తె వా), 2 00*ప్రసారసమాప్తి.

3-45 * శాస్త్రీయలలకు, 4 15 ప్రసార సమాప్తి.

సా॥ 5 30 * వహీద్‌ఖాన్ సితార్, 6-00 మరాఠీ కార్యక్రమం, 6 30 గీత్ (భ), 6 40 స్థానిక ప్రకటనలు, 6 45 గ్రామసీమ జానపదగీతాలు డాలీప్రేమిలాపిళ్ళై, 7 00 (తె వా), 7 15 గ్రామసీమ వ్యవసాయ, పశు, ఆరోగ్య విషయములపై శ్రోతలఉత్తరాలకు జవాబులు విశేషాలు, 7–45 (క వా), 8 00 తిరుప్పావుంబరం ఎస్ శివమ్ ప్రభ్మణ్య పిళ్ళై (తుడాసుందరి), 9–00 (ఆం వా.), 9-15 (తె వా), 9-30 నరళ్ సంగీత్ (ఎ భ), 9-45 రామకృష్ణతక్లా గీత్, భజన్, 10 0 రోషన్‌అలీ ఖయాల్, 10 30 ప్రసార సమాప్తి.

—

మార్కెట్ వ్యవహారాలు

గుబ్బాబుచ్చయ్య గారి వెంకటేశం కమిషన్ ఏజెంటు

(కల్దారు రేట్లు)

హయిద్రాబాద్ 13-8-1955

120 శేర్ల వల్లా ఒక్కంటికి

పసుపు	200 0-0 225 0-0
పెసుళ్ళు	26 8-0 30 0-0
దొడ్డుబియ్యం	38 0-0 40-0-0
నెంబర్లు	41-10 0 43-0-0
సాంబర్లు	45-0-0 50 0 0
సూకలు	24 0 0 29-0-0
గొట్టెబియ్యం	33 0-0 34 0-0
కందులు పెద్దవి	34-8 0 35-11 0
కందులు చిన్నవి	31-0 0 3 -6-0
మినుములు	35 0-0 38 2-0
లంకలు	24-8-0 25 0 0
పెసలు	26-0-0 28 8 0
ఉలవలు	19 0-0 20 10-0
నెల్లం	26 0 0 30-0 0
తెల్లజొన్నలు	22 8 0 25 0 0
మిరపకాయలు	90-0 0 120 0-0
ఉల్లిగడ్డ కొత్తది	14-8-0 15-12 0
చింతపండు	25 0-0 29 0-0
వేరుశనగలు	29 0-0 29 8 0
తెల్లనువ్వులు	60-0-0 70-0-0
ఇలాతిపలుకోలుచిన్నది(నం 18)	41 0-0
బోధనశక్కరి (నం 1 కి)	68-8-0
ఆముదాలు	31-14 0 32-0-0
పెద్దకందిపప్పు	45 0 0 46 0 0
చిన్న కందిపప్పు	40 0-0 41 0 0
శనగపప్పు	34 0 0 37-0-0
పెసరపప్పు	40-0 0 42 0-0
మినపపప్పు	50-0-0 55-0-0
లంకపిండి	33-0 0 34 0 0
యిర్పపలుపు	40 0-0 41 0-0

16 శేర్ల మణుగు

ధనియాలు	10 8-0 12-0 0
వోము	6-8-0 7-0-0

12 శేర్ల మణుగు

అల్లం	5-0-0 5 8 0
యెల్లిగడ్డ	2 4 0 3 12 0
వెల్లుల్లి నూనె	11-8 0

40 శేర్ల మణుగు

నెయ్యి	100-0-0 120 0-0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టినవరుకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును

న్యూయార్కు వ్రత్తి

న్యూయార్కు	ఆగస్టు 17
ప్రారంభం	33,81
ముగింపు	33 80

గ్రామ వార్తలు

సాహితీబంధు బృందం

వరంగల్, ఆగస్టు 11

ఈ రోజు సాయంత్రం 5 30 గంటలకు 'సాహితీ బంధుబృంద' నూతన ఎన్నికల సమావేశము టౌన్ హాలులో జరుగబడినది సంఘ గౌరవ సభ్యులు పీఠగల్లు కళాశాలాంధ్రోపన్యాసకులు శ్రీ చెలమచర్ల రంగాచార్యులు గారు గత సంవత్సరము పనిలోపున్న కార్యవర్గ సభ్యులు, నూతన సభ్యులు మాసమావేశంలో పాల్గొన్నారు. సాహితీ బంధు బృంద పూర్వాధ్యక్షులైన శ్రీ ఎం సువర్చనాచార్యులుగారు సభా అధ్యక్షత వహించి కార్యక్రమం నడిపినారు. ఈ సర్వసభ్య సమావేశంలో పాత కార్యవర్గం రద్దుకావించబడింది సభ్యుల స్వయం పరిచయాలు కావడంతో నూతన 'కార్యవర్గం' ఎన్నిక జరిగింది

అధ్యక్షులు శ్రీ పట్టాభిరామయ్య ఉపాధ్యక్షులు కె రాజన్‌బాబు, టి. బాలకృష్ణ, ప్ర కార్యదర్శి ఎల్లక్ష్మణ రావు, న కార్యదర్శి యన్-నరసింహారావు, కోశాధ్యక్షులు బి జగదీశ్వర్, అర్గనైజింగ్ కార్యదర్శి సి నారాయణ రావు గారలు కార్యవర్గ సభ్యులు శ్రీయన్-ము శీతుబోహన్, వి-నిరంజనరావు, కె- మురళీధరరావు, యం-బాలురావు, జి- కిషన్‌రావు, జి సాంబశివరావుగారలు అందరూ విశిష్టవరంగానే ఎన్నుకోబడ్డారు

—

పాడ్‌నగరం తా॥ కాంగ్రెస్ సమావేశం

పాడ్‌నగరం, ఆగస్టు 10

నేడు తాలూకా కాంగ్రెస్ కార్యాలయములో జి నిసి అధ్యక్షులు శ్రీ రాందేవరెడ్డిగారి అధ్యక్షతన కార్యక్రమ ప్రకారం సాయంత్రం 3 గంటలకు ప్రథమ సమావేశము, ప్రారంభమైనది. అధ్యక్షులు శ్రీ రాందేవరెడ్డిగారి కృతజ్ఞతాభినందలతో సమావేశం ప్రారంభమైనది

అధ్యక్షులు గోవాసమన్యాయట్ల సాగుభూతి జాపుతూ, సత్యాగ్రహంజేయ సిద్ధమైన అహోరాత్రిళ్ళు పనిచేస్తున్న కార్యకర్తలను అభినందించి గోవా ప్రజల బలిదానంజేసిన సత్యాగ్రహ వీరులపై సంతాపం తెలుపుతూ రెండునిముషములు మౌనవ్రతులైరి

ఎజండా ప్రకారం 1, 2 మరియు 8 వ సూత్రములు విపులముగా చర్చించబడి తీర్మానించబడినవి మిగిలిన వి వాయిదా వేయబడినవి.

యువజన కాంగ్రెస్ ప్రతినిధులు శ్రీ బి ఎస్, మూర్తిగారు మాట్లాడుతూ గోవా సమస్యను వివరించి పాడ్‌నగరం తాలూకా కాంగ్రెస్ తరపున ఒక సత్యాగ్రహబృందము ఆహ్వానించుటకు హక్కుగల యిచ్ఛేతీర్మానము చేయవలసిందిగా అధ్యక్షులవారిని అభ్యర్థించారు

కంబిలో యిబ్బంది

ఈమధ్య వర్షాలుపడుటవలన కంబి మైదానం యావత్తు బురదతోనిండి రాకపోకలకు అవరోధాలుకలిగించుటే గాక అనారోగ్యమునకు హేతువుగా నున్నది.

జిల్లా కాంగ్రెస్ ప్రతినిధులు శ్రీ ఎం దామోదర్ రెడ్డిగారు మాట్లాడుతూ ఎజండాలోని 8 వ సూత్రం (అనగా జాతి విస్తరణజ్ఞాన) సంబంధమైన పనులలో జరుగుతున్న కృషిని వివరించారు ఇందుపై ప్రభుత్వము ఖర్చు చేయుచున్న 8 లక్షల రూపాయల వృథాకాకుండా తగిన అనుభవాలను ప్రజలకి తేవలెనని తీర్మానించగోరిరి

—

భువనగిరి విజ్ఞానాంధ్రీభాషా నిలయము

భువనగిరి, ఆగస్టు 12

ఆగస్టు 7వ తేదీన పైనిలయపురస్థ సభ్య సమావేశము జరిగినది. నియమావళి ప్రకారము ఈ సమావేశమునకార్యవర్గ ఎన్నికలు జరిగినవి ఈ సమావేశమునకు శ్రీ టి సూర్యనారాయణగారు అధ్యక్షత వహించిరి

అధ్యక్షులు శ్రీ టి సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీ వి యన్ గౌడు, కార్యదర్శి శ్రీ పి బాలయ్య, సహాయ కార్యదర్శి శ్రీ నాగభూషణరావు, కోశాధ్యక్షులు శ్రీ మైసయ్య గారలు వీరు గాక పదమంది సాధారణ సభ్యులు ఎన్నుకోబడిరి

సిరిపురు కార్మికుల నల్లజండాల ప్రదర్శన

సిరిపురు, ఆగస్టు 17

ఐ. ఎన్ టి యు. సి కి చెందిన సిరిపురు మిల్లు వర్కర్ల యూనియన్, సిరిపిర్కా ఉద్యోగుల యూనియన్‌లో 572 మంది వర్కర్లను తిరిగి పనిలో పెట్టకోనందుకు నిరసనగా నల్లజండాల ప్రదర్శనం జరిపారు.

ఈ వర్కర్ల సమస్యను మార్చి చర్చించేందుకు శ్రీ గంగా ప్రసాద్ బిర్లా సిరిపురుకు రేపు తేదీనవచ్చారు శ్రీ జి సంజీవన్ రెడ్డిలో శ్రీ జి పి బిర్లా సమావేశమవుతారు ఆగస్టు 10 వరకు సాగాయి.

శ్రీ బిర్లా 300 వర్కర్లను పనిలోకి తీసుకోడానికి అంగీకరించారని, సిరిపిర్కా ఉద్యోగుల అధిక జీతాల కోర్కె నాయన పూర్తిగా అంగీకరించలేనని తెలిపినట్లుకాని, పిన్నలు పరిస్థితి పర్యాలోచించి సిరిపిర్కా ఉద్యోగుల యూనియన్ ప్రదర్శనను చేయకుండా నిలిపివేయాలని కోరారు

శ్రీ బిర్లా ఆగస్టు 11 న తిరిగి వెళ్ళిపోయారు.

—

తాండూరు యువజన కాంగ్రెస్

తాండూరు, ఆగస్టు 10

తాండూరు తాలూకా కాంగ్రెస్ కమిటీ కార్యాలయములో ఆగస్టు 7వ తేదీన యువజనసభ శ్రీ వి రామచంద్రయ్య తాలూకా కాంగ్రెసుఅధ్యక్షులవారి అధ్యక్షతలో జరిగెను.

ఈ విధంగా యొక్కటలు జరిగినవి - అధ్యక్షులు శ్రీ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు కె ప్రభాకర్, కార్యదర్శి యూసుఫ్‌దామోదర్ సహాయ కార్యదర్శి శివాజీసింధే 11 మంది సభ్యులు గల కమిటీ ఎన్నికైనది.

—

నర్సాలపు ఇళ్ళ నష్టం

నాందేడ్, ఆగస్టు 17

గత వారంలో వివరీతంగా వర్షాలు కురిసినందున యిక్కడి నూతనంగా కట్టిన 200 ఇళ్ళల్లో 35 ఇళ్ళు కూలిపోయాయి

—

ఖమ్మం మున్సిపాలిటీ వ్యవహారాలు

(మా.వి) ఖమ్మం, ఆగస్టు 17

దాదాపు ఒక నెలరోజులు నుండి ఖమ్మం మున్సిపాలిటీ వ్యవహారాలు రచ్చకెక్కుతున్నాయి కమ్యూనిస్టు వర్గానికి, పి ఎస్-పి వర్గానికి మధ్య సామరస్యం కుదరకపోయిన మున్సిపల్ అధ్యక్షులు పి ఎస్-పి కౌన్సిలర్ల మీద, పి ఎస్-పి తరపున మజ్‌దూర్ సభవారు మున్సిపల్ అధ్యక్షునిమీద ఆరోపణలు చేస్తూ కరపత్రాలు ప్రచురిస్తున్నారు

ఖమ్మం మున్సిపల్ అధ్యక్షులు శ్రీ సిహెచ్ లక్ష్మీకరనయ్య అధ్యక్షతన సమావేశమైనట్టు ఉపాధ్యక్షులు జి॥ జి. ఉపేంద్రరావుకు ఒక కమ్యూనిస్టు కౌన్సిలర్ ప్రతిపాదించారు డా॥ ఉపేంద్రరావు యీ ప్రతిపాదనను అంగీకరించలేదు. పిమ్మట మరొక కాంగ్రెస్ కౌన్సిలర్ శ్రీ ఎల్లా వరదకృష్ణమూర్తిగారి ప్రతిపాదించగా అయన ఎకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు

గోవా ఉద్యమ దృష్ట్యా ఆగస్టు 14న ఖమ్మంలో విద్యార్థులు హర్తాళ్ జరిపారు సాయంకాలం ప్రభుత్వాన్ని విమర్శిస్తూ నినాదాలిచ్చుకుంటూ

ఉభయ నగరాలలో స్వాతంత్ర్య దినోత్సవాలు

హైదరాబాద్, ఆగస్టు 17

హయిద్రాబాదు సికింద్రాబాదు ఉభయనగరాలలో వివిధ పదేశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాల వివరాలు కిందపొందుపరుస్తున్నాము –

సికింద్రాబాదు కాంగ్రెస్ సంఘం

మహాత్మాగాంధీ రోడ్డు నమీపమున కాంగ్రెస్ భవనమున మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ అనంతబుద్ధన్నగారి అధ్యక్షతన జాతీయపతాకారోహణము జరిగింది. ఈ మూడు నూరు మంది సంఘసభ్యులు ఇందులో పాల్గొన్నారు.

సీతారాంబాగ్ సంస్కృత కళాశాల

ఈ కళాశాలలో స్వాతంత్ర్య దిన మహోత్సవం 10 గంటలకు శ్రీఖండల్లి నరసింహశాస్త్రిగారి అధ్యక్షతన పతాకోత్సవము జరిగింది

ప్రసన్న గజానన బాలికా పాఠశాల

ఆలియాబాదులోని ప్రసన్న గజానన బాలికాపాఠశాలఉపాధ్యాయులు విద్యార్థినులు స్కూలు ఆవరణలో స్వాతంత్ర్యోత్సవంజరిపిరి. అనేకచోట్ల బాలికలు జాతీయపతాకాలు ఎగరవేసిరి 5 వందలమంది బాలికలు ఊరేగింపులో పాల్గొని వాడవాడలయందు స్వాతంత్ర్యగీతాలు పాడిరి పిల్లలకు మిఠాయిలు, బిస్కట్లు పంచబడినవి పాఠశాలలో రెండవనంబర్ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకరసింగ్ వర్మ పతాకాన్ని ఎగురవేశారు.

ఆలియాబాద్ వార్డుకాంగ్రెస్

ఆలియాబాద్ వార్డు మరియు వివిధ బస్తీ కాంగ్రెస్ కమిటీలవారు ఆగస్టు 15 ఉత్సవం జరుపుకొన్నారు. వార్డుకమిటీ అధ్యక్షులు శ్రీ మురళీలాల్ కృష్ణారెడ్డిగారు జండావందనము గావించిరి

వెంకట్రామారెడ్డి మహిళా కళాశాల

రాజాబహద్దర్ వేంకటరామారెడ్డి మహిళా కళాశాలలోశాసనసభస్పీకర్ శ్రీ వైద్యా జాతీయపతాకాన్ని ఎగురవేసిరి కళాశాల విద్యార్థినులు అధ్యాపకులు పాలకవర్గంవారు సమావేశంలో పాల్గొన్నారు

కేశవ మెమోరియల్ హైస్కూలు

కేశవ మెమోరియల్ హైస్కూలులో శ్రీ కె బి కులకర్ణి జండావందనము గావించిరి. ఈ సందర్భములో 'విద్యార్థి' అను విద్యార్థుల పత్రిక ప్రారంభించబడింది.

కేశవ మెమోరియల్ బాలికా పాఠశాలలో శ్రీమతి జి హనుమాబేగం పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్యదిన కార్యక్రమానికి అధ్యక్షతవహించిరి,

ఆంధ్రసరస్వతీ బాలికలఉన్నత పాఠశాల

పీర్జాదిగూడెంలో ఆంధ్ర సరస్వతీ బాలికల ఉన్నత పాఠశాల స్వాతంత్ర్య దినోత్సవాలు శ్రీ వడ్లకొండ నరసింహారావుగారి అధ్యక్షతన జరిగినవి

షమషీరాదు శిశు సంక్షేమ కేంద్రం

షమషీరాదు శిశు సంక్షేమ కేంద్రములో ఆగస్టు 15 ఉత్సవాలకు శ్రీ సి ఎస్ తియ్యబ్జీ అధ్యక్షతవహించిరి. జాతీయవిస్తరణ ప్రణాళిక క్రింద ఇవ్వబడిన రెండు రేడియోల ప్రారంభోత్సవము జరిగింది

ఎల్లారెడ్డిగూడ బస్తీ కాంగ్రెస్

ఎల్లారెడ్డిగూడ బస్తీ కాంగ్రెస్ (జి వార్డు) కార్యాలయంలో శ్రీ కె రాజయ్యగారు జండా వందనం గావించి, వరలు 2 గంటలకు శ్రీ బి శుభలక్ష్మన్నగారు జాతీయ సమితి పతాకారోహణ గావించిరి

బద్రూకా కళాశాల

రాజాబహదూర్ కిషన్ బద్రూకా అధ్యక్షతన స్వాతంత్ర్య మహోత్సవం జరుపబడినది. రాజాసాహెబ్ పతాకాన్ని ఎగురవేశారు ప్రిన్సిపాల్ అనంతరాం రాజాసాహెబ్‌లు విద్యార్థుల బాధ్యతలగూర్చి తర్వాత జరిగిన గోష్ఠిలో వలుపుక గోవాసమస్యనుగూర్చి ప్రసంగించారు

ఐ. ఎన్. టి. యు సి.

ఐ ఎన్ టి యు సి హైదరాబాద్‌శాఖ తరపున జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో గాంధీభవన్‌వద్ద ఉపాధ్యక్షులు అక్బర్ హుస్సేన్ పతాకాన్ని ఎగురవేశారు జీవన్ కిక్స్‌టైల్ వర్కర్ల యూనియన్‌వద్ద అధ్యక్షులు శ్రీ జి అంజయ్య పతాకారోహణ జరిపారు ఆ యునక్కడ మాట్లాడుతూ కార్మికులకు యజమానులకు మధ్య సామరస్య భావం విర్పడాలని ఆకాంక్షగా ఇరువర్గాలు ప్రవర్తించాలని కోరారు

జ్యోతి గ్రంథాలయం

జ్యోతి గ్రంథాలయం (కాలజ గ్రంథాలయం)లో శ్రీ॥ మిస్ ఎం కె నాయుడు పతాకోత్సవ కార్యక్రమం జరిపారు. బి సుధాకర్ ప్రసంగించారు. బాలలచిత్రకళా ప్రదర్శనం జరిగింది, పిల్లలకు మిఠాయి పంచబడింది.

'ఎ' వార్డు కాంగ్రెస్

'ఎ' వార్డు కాంగ్రెస్ కమిటీ జరిపిన స్వాతంత్ర్యోత్సవంలో ఆవాస్తులోని ఒక ముసలిదేక జండా ఎగురవేయబడింది. వార్డులో అనేకచోట్ల కూడా మహిళలే జండా వందనాలు జరిపారు, నారాయణగూడాలో వ్యవసాయమంత్రి డా॥ ఎం, చెన్నారెడ్డిగారు జాతీయపతాకం ఎగురవేశారు

ప్రథమ నంబర్ వార్డు కాంగ్రెస్

ప్రథమ నంబర్ వార్డు కాంగ్రెస్ ఆధ్వర్యాన నయాదాబాద్, మరుగుగూడా, మాదన్నపేట, రైస్‌బజార్, చాదర్‌ఘాట్, ఎగువ దంచలగూడాల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాలందు పాల్గొని శ్రీ కొండాలక్ష్మణ్ (ఎం ఎల్, బి) పతాకాలను ఎగురవేశారు ఆటుస్థలం నిర్మాణానికి రైస్‌బజార్‌లో ఒక పౌరుడు వెయ్యిగజాల స్థలాన్ని విరాళమిచ్చారు

దంచలగూడాలో మరో రెండు చోట్ల స్పీకర్ శ్రీవైద్యా పతాకోత్సవం జరిపారు ఈ ఉత్సవాలకు నగర కాంగ్రెస్ అధ్యక్షకార్యదర్శులు వాసుదేవనాయక్, బి రాందేవ్ గారలు హాజరయ్యారు.

మలక్‌పేట, అజంపురాలు

మలక్‌పేట, అజంపురాల్లో శ్రీ వాసుదేవనాయక్ స్వాతంత్ర్యోత్సవాలకు జండా వందనంతో ప్రారంభించారు, ఆయనగోవాపీపులకు జోహార్లర్పించారు సత్యాగ్రహవాద రీతి వ్యవస్థానిర్మాణాన్నిగూర్చి కూడా ఆయనవివరించారు.

దబీరపురా, యాకుత్‌పురాలు

పద్మవిభూషణ శ్రీమాడపాటిహనుమంతరావుగారు దబీర్‌పురా, యాకుత్‌పురాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతినిర్మాణ కార్యక్రమాల్లో ప్రజలు ప్రభుత్వంతో సహకరించాలని ఆయన విజ్ఞప్తి కావించారు.

ఉప్పల్ లో

హయిద్రాబాద్‌వద్దగల ఉప్పల్‌లో జిల్లాకలెక్టరు హబీబుద్దీన్, తహసీల్దార్ అధికారుల సమక్షాన పతాక వందనం జరిగింది. జాతీయఐక్యతకు విరాళమివ్వవలసిందిగా ఆయన ఉద్బోధించారు ఉప్పల్ ప్రజలకు కలెక్టరు ఒక రేడియో నిచ్చారు ఆయుర్వేదిక్ ఆసుపత్రివద్ద శ్రీ బంపర్‌లాల్ పతాకాన్ని ఎగురవేశారు

ఈశ్వరానంద బాలికా పాఠశాల

మహారాజ్‌గంజ్‌లోగల పాఠశాల ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవము నాడు ఉదయం శ్రీ వాదేవల్లి పాపయ్య సప్తగిరిదేవ పతాకారోహణ గావించబడెను శ్రీ డి లక్ష్మీనాథాచార్యులు, ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎన్ రాజ్యలక్ష్మిదేవి పాఠశాల అధ్యక్షులు శ్రీ కాంతయ్యశాస్త్రిగారు ప్రసంగించిరి శ్రీ జాదేవల్లి పాపయ్యశాస్త్రిగారు పాఠశాలకు మూడు బండల రూపాయల విరాళమునిచ్చి బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టిరి

నరోజినీదేవి స్మారక గ్రంథాలయము

సికింద్రాబాద్‌మార్కండేయలోని నరోజినీదేవి స్మారక గ్రంథాలయంలో శ్రీ ఉజ్జంబ్‌కర్ గారి అధ్యక్షతన శ్రీ పి. రామచంద్రరావు (అడిటర్) గారు జండావందనము జరిపిరి తదుపరి శ్రీమతి సంఘము ఎత్కుబాయి (విద్యాశాఖ శివరుం తిణి) గారు గ్రంథాలయమునకు ప్రారంభోత్సవము జరిపిరి ఆమె గ్రంథాలయ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ తాను 35రూపాయలువిరాళ మిచ్చిరి శ్రీ పి. రామచంద్రరావుగారు కూడా 116 రూపాయలువిరాళమిచ్చిరి తర్వాత సభలో శ్రీమతులు బి. వి సురుమూర్తి, సుశీలాదేవి, అనంతలక్ష్మి, అనంతల రంగపాండు (మేయర్) గార్లు ఉపన్యసించిరి

పిమ్మట ఘాట్కేసర్ జస్టిస్ కాంగ్రెస్ కమిటీవారు జరిపిన స్వాతంత్ర్యోత్సవంలో శ్రీ బి. వి సురుమూర్తిగారు పతాకాన్ని ఎగురవేశారు.

కేశవగిరి గ్రంథాలయం

కేశవగిరి వద్దగల గాంధీ గ్రంథాలయమువద్ద విద్యార్థి సమితి మరియు జస్టిస్ కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యమున త్రివర్ణ పతాక మెగురవేయబడెను

సాయంత్రము జరిగినసభలో అటుల బిహారీబాజ్‌పాయి గారికి జరుపు మానము జవహరిరించబడెను. యీ ఉభయ సభలను జస్టిస్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంటు శ్రీ గౌనారాజకిష్టయ్య గౌడుగారు అధ్యక్షత వహించారు. శ్రీ డి యమ్ రావు శ్రీ ఆనందరాజు గార్లు ఉపన్యసించిరి

సెంట్రల్ బ్యాంకు ఉద్యోగులు

సెంట్రల్ బ్యాంకు ఉద్యోగులనుద్దేశ్యించి ఆధ్వర్యాన స్వాతంత్ర్య దినోత్సవము ఆటలుపోటీలు, ఇతర కార్యక్రమాలతో నిర్వహింపబడింది 100 మంది ఉద్యోగుల పిల్లలు ఇందు పాల్గొన్నారు సి. ఇ సామ్యూల్ పతాకం ఎగురవేశారు. శ్రీమతి బి ఆర్ పటేల్ గెలిచినవారికి బహుమతులు పంచింది ఫ్యాన్సీడ్రెస్, సంగీత కచ్చేరీలుకూడా జరిగాయి.

వైశ్య హాస్టలు

వైశ్యహాస్టల్ భవనాల్లోని వారు హాస్టలు అధికారులు దుకాణదారులు ఉత్సాహంతో ఉత్సవం జరిపారు ఉపముంత నిరూపాక్షప్ప పతాకం ఎగురవేశారు. భవనంలో ఎర్రం వెంకన్న సప్త పతాకావిష్కరణ జరిపారు రాత్రిహాస్టల్ భవనాలు విద్యుద్దీపాలంకరణ చేయబడ్డాయి.

ఆంధ్ర సారస్వత పరిషత్తు

ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యాన నడుస్తున్న అన్ని సామాజిక విద్యాకేంద్రాల్లోను స్వాతంత్ర్యోత్సవాలు జరిగాయి. సామాజిక విద్య, నిర్మాణ కార్యక్రమాలను గూర్చి వివిధ రాజకీయ నాయకులు ప్రసంగించారు చిక్కడపల్లి కేంద్రంలో శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు పతాకం ఎగురవేశారు పరిషత్తు కార్యదర్శి కొలిచాల హనుమంతరావుగారు ప్రసంగించారు స్థానికకమిటీ అధ్యక్షులు శ్రీమతి బ్రిజ్ రాణి నిర్మాణ కార్యక్రమ వైశిష్ట్యాన్నిగూర్చి తెలిపారు.

అన్వరుల్ ఉలూం కళాశాల

అన్వరుల్ ఉలూం కళాశాల కామర్స్ స్కూళ్ళలో ప్రిన్సిపాల్ అలీఅన్వర్ జాతీయ పతాకంఎగురవేశారు విద్యార్థి యూనియన్ అధ్యక్షులు అఫ్సర్ మహ్మద్‌ఖాన్, లెక్చరర్ మొహియుద్దీన్ అలి, విద్యార్థిగంగుద్దీన్ (కవితలు వినంగించారు విద్యార్థులు క్రమశిక్షణతగూర్చి ప్రిన్సిపాల్ తెలిపారు.

మూడవసిటీ వార్డు కాంగ్రెసు

మూడవసిటీ వార్డుకాంగ్రెస్ ఆధ్వర్యాన హుస్సేనీఆలంలోని కారాంజీ వద్ద రెపబ్లికాంతి కొండాపాక కటారంగారెడ్డిగారు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మేయర్ పహబుద్దీన్ ఖాన్ ప్రసంగించారు పిల్లలకు మిఠాయిలు పంచబడినాయి.

రాజస్థాన్ హిందీవిద్యాలయంలో స్కూల్స్ ఇన్‌స్పెక్టర్ వి సోమసుందరం పతాకోత్సవం జరిపారు.

బాగారంలో

బాగారం పౌరసమితిలో పామాజిక కార్యకర్త భారతరెడ్డి పతాకోత్సవం జరిగాయి నవ విజ్ఞాన సమితి ప్రారంభోత్సవము, గ్రంథాలయారంభం జరిగాయి రాత్రి 8 వందల మందికి అన్నదానం జరిగింది 'ఇదేనా లోకం' అన్న తెలుగునాటకం ప్రదర్శించబడింది.

వివేకవర్ధనీ విద్యాసంస్థవారు పద్మవిభూషణ మాడపాటి హనుమంతరావుగారి అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవము జరిపారు

అనార్‌పేటలో

స్థానిక ప్రగతివైద్యశాలవద్ద స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. ప్రభాకర్, శ్రీ భరవాసున్‌నాయక్ అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. ఒక గ్రంథాలయం, ఒక ఆసుపత్రి తెరువబడినాయి-

ఆలీఢ్‌క్లబ్‌లో ఉదయం పతాకోత్సవం, రాత్రి విందు జరిగాయి.

పోస్టల్ అకౌంట్స్ అసోసియేషన్

పై అసోసియేషన్ ఆధ్వర్యాన తంతి తపాలా అసిస్టెంటు అకౌంట్స్ జనరల్ కార్యాలయంలో ఆగస్టు 15 ఉత్సవంజరుపబడింది. అసిస్టెంట్ ఎజి శ్రీ యు. దేవిదాస్ ఆధ్యక్ష పతాక వందనం జరిపారు. నిజాంజిల్లాలో పని చేయుచలసింగా అయన ఉద్యోగులు ఉద్బోధించారు మిఠాయిలు పంచబడినాయి.

ఉస్మానగంజి

ఉస్మానగంజ్ ఖదీర్ తోపుఖానాలో బాలసంఘజస్టిస్ కాంగ్రెస్ సంయుక్తాధ్వర్యాన పోకరణల్ అధ్యక్షతన హయిద్రాబాద్ మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ సత్యయ్య గారిచే పతాకోత్సవం గావింపబడెను. శివసంకరము ఉపముంత శ్రీ శంకరదేవ్ విద్వేషి అప్పుశాస్త్రము గూర్చి ఉపన్యసించిరి లాటు కర్ (అడ్వొకేట్) గారు గోవా విషయంపై ఉపన్యసించిరి రాత్రికిరుమహాత్మా గాంధీ పండిత నెహ్రూ గారల జీవిత చరిత్ర ఘట్టములు ముస్లిం చేహారికధా రూపమున చెప్పబడెను.

అమెరికాలో భారతీయ యువతులు

మిన్నెసోటా వ్యావసాయిక కుటుంబాలతోకలిసి అమెరికాలో కొన్ని దినాలు గడుపుతున్న భారతీయయువతులు ఈచిత్రంలో చూడ లము. (క్రితి) మిస్ అతియా సుల్తానా (హయిద్రాబాదు), (కుడ్య) మిస్ కేయబర్ట్రాన్ (మద్రాస్) లు మిన్నెసోటా విశ్వవిద్యాలయపు హోం ఎకనమిక్స్‌స్కూలు విద్యార్థులు తయారుచేసిన దుస్తులను పరిశీలిస్తూ, కుట్టువని విశేషాలను స్కూలు డైరెక్టర్ డా॥ లూయీస్ స్టైడ్‌మన్ (ఎడమ) తో చర్చిస్తున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

కాల్పులవలని వచ్చింది మొత్తం 18 మంది గాయపడ్డారు వారిలో ఒకవ్యక్తి ఆందోళనకరంగా ఉంది. నిన్న టి అల్లర్లవల్ల మొత్తంమీద 90 మంది గాయపడ్డారని అంచనా.

నిన్నటి సంఘటనల సంబంధంలో బొంబాయి పోలీసు 123 మంది నిరసనకారులను అరెస్టుచేసినది. వీరిలో పోలీసులచే జరుపబడిన ఫైరింగ్ లాఠీ ఛార్జీలలో గాయపడినవారుకూడా కలరు. ఇట్టి క్షతగాత్రులు అస్పత్రులలోనే నిర్బంధ-లో ఉంచబడినారు

పోలీసులు అరెస్టుచేసినవారిలోబొంద్రని ఎస్‌ప్లనేడ్ ప్రెసిడెన్సీమెజిస్ట్రేటు ముందు హాజరు పరచారు.

వీరిపై లూటీ,అక్రమంగా సమిమూడుట- రాళ్లు రువ్వుట అస్తికి నష్టం కల్పించుట, రోడ్లలో రాకపోకల ఆటంకపరచుట మొదలగు నేరాలు మోపబడినవి.

గోవా పోరాటంలో అమరులు జానిన మృతవీరుల కుటుంబాలనుపోషించుటకు ఆర్థికమైన బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నిధిని ప్రారంభించారు ఈ నిధి సేకరణకై ఒక కమిటీ నిర్మరచబడినది దీని సభ్యులు ఎస్. కె పాటిల్ బి పి సి సి అధ్యక్షులు, జి డి సోమాని బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నిధి అధ్యక్షులు బాబు భాయ్ ఎం చినాయ్ ఇండియన్ మర్చెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం హారిస్, ఆర్. ఎస్. పాండే గౌరవ కార్యదర్శులు

నేటి రాత్రి నేటి రాత్రి

సంగీతము, కథ, విచిత్రములతో నిండిన అద్భుత చిత్రము.

నృత్యములు వహీదారహమాన్ రోజులుమారాయి

ఖ్యాతి

విరల్ ప్రొడక్షన్స్ వారి

'కన్యాదానం'

(తెలుగు)

తా॥ శాంతరావు, సి. యస్. ఆర్, రాజనాల, దొరస్వామి, జానకి, బాలసరస్వతి, రమాదేవి, చంద్రకళ, హేమలత.

సాగర్ చిత్ర

హయిద్రాబాద్. సికింద్రాబాద్,

మార్కండేయ

వరంగల్.

హౌస్ ఫుల్ కుర్చీలు రిలీజ్,

[Trupix]

Edited Printed and Published by N Narotham Reddy, M.A., at the Golconda Press for Golconda Publications Ltd, Hyderabad.